


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 151 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 బుధవారం 27 ఆగస్టు 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్






# బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

## పాల్గొన్న సిఎం రేవంత్, డిప్యూటి భట్టి, మంత్రులు

**పాట్నా,ఆగస్ట్26(సమయజ్యోతి):**

బీహార్ లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్ లోని సుపాల్ లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలిసి ప్రియాంకగాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. ఒకరోజు విరామం తీసుకున్న వోట్ అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. ఆదివారం అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీమాట్లాడుతూ..బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాయన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు. ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నామన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.

గాంధీ కుటుంబం నాకు

# దైవంతో సమానం..

ఆర్ఎస్ఎస్ గీతాలాపనపై డీకే వివరణ

**ఆగస్ట్26(సమయజ్యోతి)**

కర్ణాటక అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ కర్ణాటక అధ్యక్షుడు డీకే శివకుమార్ ఆర్ఎస్ఎస్ గీతాన్ని ఆలపించిన విషయం తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ పార్టీలో వివాదం చెలరేగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ అసెంబ్లీలో ఆర్ఎస్ఎస్ గీతం పాడటంపై పలువురు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. డీకే పార్టీ మారుతున్నారంటూ ఊహాగానాలు కూడా వినిపించాయి. ఈ వివాదంపై డీకే తాజాగా స్పందించారు.






భారత ఎగుమతులపై

# 50శాతం సుంకాలు

## నేటి నుంచే అమల్లోకిరానున్న ట్రంప్ ఆదేశాలు

## - సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బిఐ



**వాషింగ్టన్,ఆగస్ట్26(సమయజ్యోతి):**

భారతీయ ఎగుమతులపై 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ సర్కార్.. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి భారత్‌పై మరో 25 శాతం టారీఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 6న ఈ ఎగ్జిటీవ్ ఆర్డర్‌పై 14329పై సంతకం చేసిన ట్రంప్..ఈ నెల 27 నుంచి 50 శాతం టారీఫ్‌లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు.



# ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి

## -తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం

## -వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు

## -గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ

**గాంధీనగర్,ఆగస్ట్26(సమయజ్యోతి):**

భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు- విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తు న్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్దం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్‌లోని హన్సల్ పుర్ మారుతీసుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారం భించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారా తో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల



- ఇచ్చిన హామీలు నిలుపుకోలేక నానా తంటాలు
- ఓట్ చోరీ అంటూ ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది
- పిసిసి చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్

**కరీంనగర్,ఆగస్ట్26(సమయజ్యోతి):**

కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాగ్దానాలు అమలుకాలేదని, మోసపూరిత హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు.

అత్యాధునిక ఆయుధాలు, సెన్సార్లతో

# రూపకల్పన



- వాళ్లకు గాల్లో ఎగిరే ఎఫ్-35 ఉంటే... మనకు నీటిపై తేలే ఎఫ్-35 ఉంది: రాజ్ నాథ్ సింగ్
- నేవీ అమ్ములపొదిలోకి రెండు కొత్త స్టెల్త్ యుద్ధనౌకలు
- ఐఎన్ఎస్ ఉదయగిరి, హిమగిరిలను ప్రారంభించిన రాజ్‌నాథ్ సింగ్
- మన నౌకలు అమెరికా ఎఫ్-35 లాంటివన్న రక్షణ మంత్రి
- పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో నౌకల నిర్మాణం
- మరింత బలపడిన భారత నౌకాదళ శక్తి

**ఆగస్ట్26(సమయజ్యోతి)**

“అమెరికాకు గగనతలంలో దూసుకెళ్లే ఎఫ్-35 ఫైటర్ జెట్లు ఉంటే, మనకు నీటిపై తేలియాడే ఎఫ్-35 యుద్ధనౌకలు ఉన్నాయి” అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. తూర్పు నౌకాదళ కమాండ్ వేదికగా భారత నావికాదళ అమ్ములపొదిలోకి మరో రెండు శక్తిమంతమైన యుద్ధనౌకలు చేరాయి. ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ హిమగిరి పేరుతో నిర్మించిన ఈ మల్టీ-మిషన్ స్టెల్త్ ఫ్రిగేట్లను ఆయన జాతికి అంకితం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# 50శాతం సుంకాలు

దీంతో తాజాగా 25 అదనపు సుంకాలపై అమెరికా అధికారికంగా బహిరంగ నోటీసులు జారీ చేసింది. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27 తెల్లవారుజాము 12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ- విడుదల చేసిన నోటీసుల్లో పేర్కొంది. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన అధిక సుంకాల్లో మొత్తం ఎగుమతిదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటే.. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాత్రం టారిఫ్‌ల ప్రభావంపై మాట్లాడారు. యుఎస్ విధించిన 50 శాతం టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. యుఎస్ టారిఫ్‌లు దేశీయ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తే ఆర్‌బిఐ తగిన విధాన చర్యలతో స్పందిస్తుందన్నారు. మేము బ్యాంకింగ్ రంగానికి తగినంత నగదు లభ్యతను అందించాము. ముఖ్యంగా ఎక్కువగా ప్రభావితమైన రంగాలకు మద్దతును ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే మరోవైపు ఆర్థిక వృద్ధిపై దృష్టి కోల్పోలేదని మల్హోత్ర అన్నారు. భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని మల్హోత్ర ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ వద్ద ఇప్పటికే 695 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయని.. ఇవి 11 నెలల విదేశీ వాణిజ్యానికి సరిపోతాయన్నారు. సుంకాల మొత్తం ప్రభావం తక్కువగా ఉంటు-ందని మల్హోత్ర తెలిపారు. అయితే.. రత్నాలు, ఆభరణాలు, -టె-క్స్-టైల్స్, దుస్తులు, ఎంఎస్‌ఎంఇ రంగాలపై కొంత ప్రభావం ఉండవచ్చన్నారు. ప్రభుత్వం ఉచిత వాణిజ్య ఒప్పందాలపై కూడా దృష్టి సారిస్తోందన్నారు. వృద్ధికి తమ వంతుగా ఇప్పటికే రెపోరేటు-ను 100 బేసిస్ పాయింట్లు- తగ్గించిందని గుర్తు చేశారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న అంశాలను అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. బ్యాంక్ రుణాలను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామన్నారు. పెట్టుబడుల సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంక్‌లు ఓ తాటి పైకి వచ్చి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే దేశాభివృద్ధి ముందు కెళ్తుందని మల్హోత్ర అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్ధే లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుం దన్నారు. స్థూలంగా భారత ఆర్థికవ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయన్నారు.

మొదటిపేజీ తరువాయి

## అత్యాధునిక ఆయుధాలు, సెన్సార్లతో

# రూపకల్పన

ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, నావికాదళం స్వదేశీ పరిజ్ఞానంతో ఒక తేలియాడే ఎఫ్-35ను నిర్మించిందని ప్రశంసించారు. అమెరికాకు చెందిన ఎఫ్-35 జెట్లు వాటి వేగానికి, శత్రువుల రాడార్లకు చిక్కని స్టెల్త్ సామర్థ్యానికి ప్రసిద్ధి అని గుర్తుచేశారు. మన యుద్ధనౌకలు కూడా అలాంటి అత్యాధునిక సాంకేతికతతో నిర్మితమయ్యాయని ఆయన పేర్కొన్నారు. అత్యాధునిక ఆయుధాలు, సెన్సార్లతో కూడిన ఈ నౌకలు మన సముద్రాలకు అజేయ రక్షకులుగా నిలుస్తాయని ధీమా వ్యక్తం చేశారు.పూర్తిగా భారత్‌లోనే నిర్మించిన ఈ నౌకల్లో సుదూర లక్ష్యాలను ఛేదించే ఆయుధాలు, సూపర్‌సోనిక్ క్షిపణులు, రాకెట్ లాంచర్లు, టార్పెడోలు, ఫైర్-కంట్రోల్ వ్యవస్థలు వంటివి ఉన్నాయని రాజ్‌నాథ్ వివరించారు. ప్రాజెక్ట్ 17ఏ కింద ఈ నౌకలను అభివృద్ధి చేశారు. వీటిలో ఐఎన్‌ఎస్ ఉదయగిరిని ముంబైలోని మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ (ఎండీఎల్), ఐఎన్‌ఎస్ హిమగిరిని కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ (జీఆర్‌ఎస్‌ఈ) నిర్మించాయి. గతంలో 30 ఏళ్లకు పైగా దేశానికి సేవలందించిన పాతతరం యుద్ధనౌకల పేర్లనే వీటికి పెట్టడం విశేషం.ఈ రెండు నౌకల రాకతో భారత నౌకాదళం 'బ్లూ వాటర్ నేవీ'గా మరింత బలోపేతమైందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. భవిష్యత్ సవాళ్లకు అనుగుణంగా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, ఆయుధ సంపత్తిని పెంచుకోవాలని ఆయన బలగాలకు పిలుపునిచ్చారు.

మొదటిపేజీ తరువాయి

# గాంధీ కుటుంబం నాకు దైవంతో సమానం..

గాంధీ కుటుంబం తనకు దైవంతో సమానం అని చెప్పుకొచ్చారు.ఈ వివాదంపై క్షమాపణ చెప్పడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఆర్‌ఎస్‌ఎస్ గీతం పఠనంపై ఎవరినైనా బాధపెడితే క్షమాపణలు చెబుతానని.. కానీ దీన్ని రాజకీయంగా చూడటం సరికాదన్నారు. గాంధీ కుటుంబం పట్ల తన జీవితాంతం విధేయత, నిబద్ధత ఉంటుందని పేర్కొన్నారు. 'ప్రతిపక్ష నాయకుడు ఆర్. అశోకను విమర్శించడానికి నేను ఆర్‌ఎస్‌ఎస్ గీతాన్ని పఠించాను. అంతేకాని వారిని ప్రశంసించడానికి కాదు. ఎమ్మెల్యే కావడానికి ముందు 47 ఏళ్ల వయసులో నేను రాజకీయ శాస్త్రంలో డిగ్రీ పూర్తి చేశాను. కాంగ్రెస్, గాంధీ కుటుంబం, ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ, జనతాదళ్ (లౌకిక), కమ్యూనిస్టులు, ఇతర రాజకీయ పార్టీల చరిత్రను అధ్యయనం చేశాను. రాజకీయ ప్రయోజనాల కోసం నా మాటలను దుర్వినియోగం చేస్తున్నారు. ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు' అని డీకే మండిపడ్డారు.

# డీకే నోట సంఘ్ పాట..

కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అసెంబ్లీ లో ఆర్‌ఎస్‌ఎస్ గీతాన్ని ఆలపించడం ఆసక్తికరంగా మారింది. డీకే చర్యతో బీజేపీ ఎమ్మెల్యేలు ఆశ్చర్యంతో హర్షధ్వానాలు చేశారు . చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట ఘటనపై చర్చ సందర్భంగా ఈ పరిణామం చోటు చేసుకుంది. ప్రతిపక్ష నాయకుడు ఆర్. అశోక్.. శివకుమార్‌కు ఆర్‌ఎస్‌ఎస్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. దీనికి ప్రతిస్పందనగా డీకే ఆర్‌ఎస్‌ఎస్ గీతం 'నమస్తే సదా వత్సలే' ఆలపించారు. డీకే ఆర్‌ఎస్‌ఎస్ గీతాన్ని ఆలపించడంతో అక్కడున్న బీజేపీ ఎమ్మెల్యేలంతా ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. గట్టిగా బల్లలు చరిచారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. సీఎం కుర్చీ ఇవ్వకుంటే తాను బీజేపీలో చేరుతానని కర్ణాటక కాంగ్రెస్‌కు డీకే హింట్ ఇచ్చారని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మరోవైపు డీకే శివకుమార్ ఆర్‌ఎస్‌ఎస్ పాటను ఆలపించడంతో అసెంబ్లీలో గందరగోళం, వాగ్వాదం నెలకొంది.

# భారీ ఖైరతాబాద్ గణేశుడు

### మట్టితో పాటు సంప్రదాయ రంగులు

### నేడు పూజలతో అంకురార్పణ

**హైదరాబాద్,ఆగస్ట్26(సమయజ్యోతి):**

వినాయకచవితి అనగానే ఖైరతాబాద్ గణేషుడే గుర్తుకు వస్తాడు. ఈసారి కూడా ఖైరతాబాద్ వినాయకుడు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాడు. భారీ గణపతిని మట్టితో చేశారు. గణేష్ విగ్రహం తయారీ పూర్తి అయింది. ఏటా హైదరాబాద్‌లో ఎటు చూసినా వినాయకచవితి సందడే కనిపించేది. వినాయకచవితి అంటేనే బోలెడంత జోష్ ఉండేది.

మొదటిపేజీ తరువాయి

# మాది నిజంగానే దేవుళ్ల పార్టీ

### ఇచ్చిన హామీలు నిలుపుకోలేక నానా తంటాలు

### ఓట్ చోరీ అంటూ ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్

### ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది

### పిసిసి చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్

**కరీంనగర్,ఆగస్ట్26(సమయజ్యోతి):**

కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాగ్దానాలు అమలుకాలేదని, మోసపూరిత హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 30 ఏళ్లుగా తాను ప్రజాప్రతినిధిగా ఉన్నానని చెప్పారు. వార్డు మెంబర్ కానివాళ్లు కూడా విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. దొంగ ఓట్లు- అంటూ కాంగ్రెస్ నేతలు చేసే దుష్ప్రచారం ప్రజలను అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చిందా? కేంద్రం నిధులు ఇస్తుందనే ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు రాత్రిపూట యాత్రలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. కరీంనగర్‌లో ప్రతి ఓటూ పరిశీలించి దొంగ ఓట్ల తీసేయాలి. రెండు చోట్ల ఓటు- వేయడం ఎవరికైనా సాధ్యమా?అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఓట్ల చోరీ గురించి కాకుండా సీట్ల చోరీ గురించి మాట్లాడాలి. రొహింగ్యాల విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. దేశం ముఖ్యమా? ఓటు- బ్యాంకు ముఖ్యమా? అప్పుడు భారత రాష్ట్ర సమితి.. ఇప్పుడు కాంగ్రెస్.. రెండూ అదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని బండి సంజయ్ విమర్శించారు. ప్రజలను కలవకుండా రాత్రి పూట యాత్రలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. టీ-పీసీసీ చీఫ్ ఒక గజినీ.. ఆయనను ఎవరైనా గుర్తు పడతారా అని ప్రశ్నించారు. మహేష్ గౌడ్ వార్డు మెంబర్‌గా కూడా గెలిచావా అని బండి సంజయ్ నిలదీశారు. తెలంగాణలో ఓటు-చోరీ జరిగితే.. కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లు కూడా తామే గెలిచే వాళ్లమని చెప్పుకొచ్చారు. ప్రజల ఓట్లతో మహేష్ గౌడ్ ఒక్కసారైనా గెలవాలని ఛాలెంజ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో మీరెలా గెలిచారని ప్రశ్నించారు. టీపీసీసీ చీఫ్ బీఆర్‌ఎస్ మనిషి అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆయనకు సెక్యూరిటీ- కావాలని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఓటు- చోరీ జరిగిందని ప్రజలను మహేష్ గౌడ్ అవమానిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే ఓట్ల బిచ్చగాళ్లు అని విమర్శించారు. టోపీలు పెట్టుకుని ఓట్ల కోసం వెళ్లేది కాంగ్రెస్ నేతలే అని ఆక్షేపించారు. రోహింగ్యాలు వచ్చింది కాంగ్రెస్ హయాంలోనేనని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్రం నిధుల కోసమే ఇప్పుడు స్థానిక ఎన్నికలు జరుగుతాయని బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పంచాయితీలకు ఒక్క పైసా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలపై ప్రజలు కొట్టేట్లు ఉన్నారని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. కరీంనగర్ లో ఒక్కో మైనార్టీ ఇంట్లో 200 ఓట్లున్నాయని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ లో అధికారం ఎలా వచ్చిందని బండి ప్రశ్నించారు. ఎన్నికలున్నా.. లేకున్నా హిందూ ధర్మం కోసం నిలబెడతాం అని స్పష్టం చేశారు. భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు వాళ్లెక్కడికి వెళ్లారని నిలదీశారు. తమది దేవుళ్ల పార్టీ అని మీది బిచ్చపు బతుకు అని ఎద్దేవా చేశారు. సనాతన ధర్మం కోసం బిజెపి నిలబడుతుందని, యుపిఎ హయాంలోనే రోహింగ్యాలు దేశంలోకి వచ్చారని తెలిపారు. కరీంనగర్ లో హిందూ ఓటు-ద్వారానే గెలిచానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి

**గాంధీనగర్,ఆగస్ట్26(సమయజ్యోతి):**

భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు- విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తు న్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్దం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్‌లోని హన్సల్ పుర్ మారుతీసుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారం భించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారా తో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనొ పాల్గొన్నారు. భారత్ స్వాలంబన సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ-విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తొషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యం తో ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ-విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిది ద్దాలను కుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడించారు. మారుతీ సుజుకీ ఇ-విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61÷ఔర బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది. భారత్‌లో ఇ-విటారా తయారీకి రూ.2, 100 కోట్లు- వెచ్చించినట్లు- మారుతీ సుజుకీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాషి టకేయుచి గతంలో తెలిపారు. మారుతీ సుజుకీ ఈవీలు కొనుగోలు చేసేవారికి స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టలేషన్ సపోర్ట్‌ను అందించనున్నట్లు- తెలిపారు. తొలిదశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాలను అందించనున్నట్లు- వివరించారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు మారుతీ సుజుకీ ఛార్జింగ్ పాయింట్లను అందుబాటు-లోకి తేనున్నట్లు- చెప్పారు.

# స్థానిక ఎన్నికలపై కసరత్తు

## ఓటర్ల జాబితా విడుదలకు ఇసి నోటిఫికేషన్

## 28లోపు ముసాయిదా జాబితా ప్రకటన

**హైదరాబాద్,ఆగస్ట్26(సమయజ్యోతి):**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మద్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ- జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు,కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీ-లో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ-. ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది . సబ్ కమిటీ- ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది.




# పర్యావరణ హిత మట్టి వినాయకుల తయారీ

### ప్రధానోపాధ్యాయులు శేషాద్రి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

బుధవారం వినాయక చవితి సందర్భంగా కౌడిపల్లి మండలం లోని తమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్నారంలో విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేసినట్లుగా ప్రధానోపాధ్యాయులు శేషాద్రి తెలియచేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శేషాద్రి మాట్లాడుతూ విద్యార్థులకు పర్యావరణ హిత మట్టి వినాయకులనే వాడాలని రసాయనిక పదార్థాలను వాడి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసే వినాయకుల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని అన్నారు భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించవలసిన అవసరం ఉన్నదని అన్నారు మట్టి వినాయక విగ్రహాల వాడకము వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకాంత్ పద్మారెడ్డి అనిల్ రమేష్ వసుధ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 15లోగా చీరల ఉత్పత్తి ఆర్డర్ పూర్తి చేయాలి

## చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కలెక్టర్ తో కలిసి సమీక్ష

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అందించిన చీరల ఉత్పత్తి ఆర్డర్ ను వచ్చే నెల సెప్టెంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ సూచించారు. ఎస్ హెచ్ జీ సభ్యులకు అందజేసే ఏకరూప చీరల ఉత్పత్తిపై రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు చెందిన బాధ్యులతో హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హాజరై, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమ బాధ్యులకు మొత్తం కేటాయించిన ఆర్డర్, వారు ఉత్పత్తి చేసిన అంశాలపై సమీక్ష చేశారు. ఉత్పత్తిలో చాలా వెనుక బడిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు ఏకరూప చీర చీరలు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని వెల్లడించారు. ఈ చీరల ఉత్పత్తి ఆర్డర్ లో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ కేటాయించడం జరిగిందని వివరించారు. మొత్తం 4 కోట్ల 30 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ ఇచ్చామని, ఇప్పటిదాకా దాదాపు 50 శాతం పూర్తి అయిందని వెల్లడించారు. మిగతా ఆర్డర్ ను వచ్చే నెల 15 లోగా ఇవ్వాలని స్పష్టం చేశారు. దానికి అనుగుణంగా పరిశ్రమ బాధ్యులు పవర్ లూమ్స్, కార్మికులు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసుకొని, ఎట్టి పరిస్థితుల్లో లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఉత్పత్తిలో వెనుకబడిన వారు తమ ఆర్డర్ పూర్తి చేయని పరిస్థితుల్లో మిగతావారికి దానిని అందిస్తామని స్పష్టం చేశారు. పరిశ్రమ బాధ్యుల వద్ద ఉన్న వస్త్రాన్ని వెంటనే గోదాముకు తరలించాలని సూచించారు. దీంతో మిగతా ప్రక్రియ వేగంగా పూర్తి అవుతుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షకు అనుగుణంగా చీరలు పంపిణీ చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు నిరంతరం ప్రభుత్వ ఆర్డర్లు అందించేందుకు సర్కార్ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పరిశ్రమలోని యంత్రాలను ఆధునీకరించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ పేర్కొన్నారు. దీంతో మార్కెట్ తో పోటీ పడే అవకాశం ఉంటుందని, మరిన్ని ఆర్డర్లు వస్తాయని తెలిపారు వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆలోచన చేయాలని సూచించారు. వస్త్ర పరిశ్రమ ఆర్డర్లకు సంబంధించిన బిల్లులు త్వరలోనే అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వస్త్ర పరిశ్రమకు సంబంధించిన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్, జీఎస్టీ తదితర సమస్యలను పరిశ్రమ బాధ్యులు ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. ఆ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు. సమీక్ష సమావేశంలో చేనేత జౌళి శాఖ జేడీ, టెస్కో సీజీఎం ఎన్ వీ రావు, ఏడీ రాఘవరావు, అధికారులు, సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు పాల్గొన్నారు.

# అక్టోబర్ లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

అగ్రహారం అంజన్న ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనులు రానున్న అక్టోబర్ లోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అగ్రహారంలోని హనుమాన్ ఆలయం వద్ద రూ.31 లక్షలతో ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ ఇటీవల మొదలు పెట్టగా, కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణాల విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ శాఖ డీఈ విష్ణువర్ధన్, అగ్రహారం అంజన్న ఆలయ ఈఓ శ్రీనివాస్ ఉన్నారు.



# పేద కుటుంబానికి బియ్యం సరుకులు వితరణ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు నాగరాజు ఆధ్వర్యంలో సంస్థ సభ్యులు దాత అందే ప్రకాష్ సహకారంతో "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా, కాసిం కుటుంబానికి 25కిలోల రైస్ బ్యాగ్, నిత్యావసర సరుకులు వితరణ చేశారు. కార్యక్రమంలో సభ్యులు, ప్రతినిధులు, అమ్మరాజు, మసూద్, రవి, కరణ్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలోని పాండురంగ ఫంక్షన్ హాల్ లో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు, జిల్లా మండల కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



# బాధ్యతలు చేపట్టిన హెచ్ఎం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మెండోర

మెండోరా మండలంలోని పోచంపాడు జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం గా పి.మమత బాధ్యతలు చేపట్టారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం మంచి విద్యను అందించి 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తానని, ప్రత్యేకంగా తరగతులు నిర్వహిస్తానని తెలిపారు.



# జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు : కలెక్టర్

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 26 :



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించే ఆది దేవుడైన గణేష్ చతుర్థి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగ ప్రతి ఇంటా సుఖ సంతోషాలు నింపాలని, గణనాథుడి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అభిలషించారు. పర్యావరణానికి హాని కలుగని విధంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని భక్తి శ్రద్ధలతో పూజించాలని సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు.

# కిసాన్ నగర్ లో ఉచిత కంటి శిబిరం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం కిసాన్ నగర్ లయన్స్ భవనంలో మంగళవారం బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్మూర్ లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ పుణ్యరాజు 20 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో మోతి బిందు ఉన్న వారిని గుర్తించి శస్త్ర చికిత్సల కోసం ఆర్మూర్ లయన్స్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ శైలేందర్, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం, కార్యదర్శి జ్ఞాన సాగర్ రెడ్డి, బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, కోశాధికారి వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కలెక్టరేట్ లో మట్టి గణపతుల పంపిణీ

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 26 :

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో మంగళవారం బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ద్వారా కొనసాగుతున్న హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తుండడం ప్రశంసనీయమని ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలోనూ ప్రభుత్వపరంగా మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ప్రభు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.





# పౌష్టిక పానీయాలు పంపిణీ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం కిసాన్ నగర్ లోని ఉన్నత పాఠశాలలో బుధవారం బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పౌష్టిక పానీయాలు పంపిణీ చేశారు. ఎస్సై శైలేందర్, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం, కార్యదర్శి జ్ఞాన సాగర్ రెడ్డి, బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, కోశాధికారి వంశీ రెడ్డి, షేక్ రహీముద్దీన్, ప్రధానోపాధ్యాయిని కృష్ణవేణి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక


## సంపాదకీయం

# ప్రకృతి ప్రేమే... వినాయక పూజ !

భారతీయ సాంప్రదాయాలు, పండగలు అన్నీకూడా ప్రకృతితో ముడిపడి ఉన్నవే. ప్రకృతిని ఆరాధించడం మనజీవితంలో నిత్యకృత్యం. ప్రకృతితో ముడిపడి ఉన్న పంచభూతాలను ఆరాధించడం వేదకాలం నుంచే ఉంది. మట్టితో గణపతులను చేయడం, పూలూపత్రి పెట్టడం, అవన్నీ చెరువులో వేయడం వెనక ప్రకృతి పరమార్థం దాగివుంది. మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి.ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానందపడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం? ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! అయితే ప్రకృతిని ఆరాధిస్తున్న మనం..దాని విధ్వంసాన్ని పట్టించుకోవడం లేదు. ప్రకృతి పరిరక్షణ చర్యలను పెద్దగా గుర్తించడం లేదు. దీనినుంచి బయటపడే మార్గాలను ఆలోచించాలి. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. గణపతి అంటే ప్రకృతి ప్రియుడు. ఆయనకు మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధన కిందకే వస్తుంది. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్య రహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్ల వీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంక రించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతి ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. ఇవన్నీ ప్రకృతికి దగ్గరగా ఉండేలా చూడాలి. అలాగే ప్రకృతి పరిరక్షణ ద్వారా పండగల పరమార్థం తెలుసుకోవాలి. గణపతి నవరాత్రుల కోసం ఖర్చు చేసే మొత్తాన్ని ప్రకృతి పరిరక్షణకు ఉపయో గిస్తే కరోనా లాంటి వైరస్‌లు మనలను ఏమీ చేయలేవు. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతో పాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుందీ పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరం లోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మిది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయ డానికి ఈ 21 పత్రాలు ఉపయోగపడతాయట. అందుకే తొమ్మిది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైమూడు గంటలయ్యాక తమలో ఉన్న ఔషధగుణాల ఆల్కలాయిడ్స్‌ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన శాతం పెరుగుతుంది. వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటు చేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతిఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడకున్నవారం అవుతాం. ఇటీవల కొంతకాలంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్యారిస్, రసాయనాలు కలిగిన రంగులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వినాయక నిమజ్జనంతో ఈ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చెరువులు, కుంటలు, తటాకాలు, బావులు, నదులకు పర్యావరణ నష్టం జరుగుతోంది.ఈ జలాల్లో నివసించే అనేక జీవకోటి మనుగడకు విఘాతం ఏర్పడుతోంది. అలాగే నీరు కలుషితం అవుతోంది. దీంతో మళ్లీ ఇది వాడడానికి వీలు లేకుండా హైదారాబాద్ హుస్సేన్ సాగర్‌లా కాలుష్య కాసారంగా మారుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మట్టి గణపతులను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణం కాపాడుకోగలం.

# “గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు.”

## మామూళ్ల మత్తులో అధికారులు



ప్రత్యేకం

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో, పట్టణాలలో పుట్టగొడుగుల్లా బెల్టు దుకాణాలు మద్యం ను విక్రయిస్తున్నాయి . మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతూ వున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగు తున్నాయి పల్లెలు, పట్టణాలనే తేడా లేకుండా ఏరులై పారుతున్న అన్నీ తెలిసినా అటువైపు కన్నెత్తిచూడ కుండా ఎక్సైజ్ అధికారులు వ్యవహరించడం జరుగుతుందని ఆరోపణలు వినవస్తోంది. అన్ని జిల్లాలలో బెల్టు షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, పట్టణాలనే తేడా లేకుండా కిరాణాదుకాణం నుంచి మొదలుకొని నివాసగృహాలు, పాన్ షాపులు, కల్లు కాంపౌండ్‌ల సమీ పంలో మద్యం ఏరులై పారు తోంది. భవననిర్మాణ కార్మికులు, కూలీలు, హెూటల్‌లు, ఇసుక రవాణా కార్మికుల కు తెల్లవారు జామునే మద్యం అందిస్తూ బెల్టు దందాను మూడు క్వార్టర్లు, ఆరు ఆఫ్‌లుగా సాగిస్తున్నారు. గతంలో వైన్ షాపుల పరిసరాలలో కొనసాగిన ఈ దందా ప్రస్తుతం గల్లీకొకటి ఏర్పాటు కావడంతో మ ద్యం ప్రియులు ఉదయం టీ, కాఫీల కు బదులుగా మద్యంను తాగుతూ ఎక్కడ పడితే అక్కడ పడిపోతూ గాయాలపాలవుతున్నారు. కొన్ని ప్రాంతాలలో ప్రత్యేకంగా ఉదయం పూట వా హనాలలో తీసుకువచ్చి, ఆ ప్రాంతంలోనే ఓ కల్లు కాంపౌండ్ పరిసరాలలో పలువురు పాన్‌షాపులు ఏర్పాటుచేసి అందులో బెల్టుదుకాణం నడిపిస్తున్నారు. ఈ విషయం ఎక్సైజ్ అధికారులకు తెలిసినా అటు వైపు కన్నెతి చూడడం లేదనే విమర్శలు ఉన్నాయి.గుడుంబా విక్రయాలు మానేసిన వారికి ప్రభుత్వం ఓవై పు స్వయం ఉపాధి మార్గాలతో జీవనోపాధి కల్పిస్తుంటే, మ రో వైపు బెల్టు దుకాణాలు పల్లెలు, పట్టణ ప్రజలను మత్తులో ముంచుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో బెల్టు దుకాణాలు కొనసాగుతున్నా.. చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.లిక్కర్ డాన్లు వివిద జిల్లాల్లో కమీషన్లకు బెల్టు షాపుల వారికి మద్యం సరఫరా చేస్తున్నారు. రోజుకు ఎంత అమ్మితే అంత కమీషన్లు అందిస్తుండడంతో బెల్టుషాపుల నిర్వాహకులు ఒకరిని చూసి మరొకరు ఈ దందాను జీవనోపాధిగా చేసుకుంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ దందాను బహిరంగంగా కొనసాగిస్తూ ప్రజలను మత్తులో ముంచుతున్నారు. ఆ మద్యం తాగిన వ్యక్తులు వాటికి బానిసలై తమ ఆరోగ్యాలను పాడుచేసుకుంటున్నారు.ఒకప్పుడు నగరాలు ,పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ఈ దందా ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోనూ విచ్చలవిడిగా కొనసాగు తోంది. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో బెల్టు దుకాణాలపై ఉక్కుపాదం మోపుతున్నామని అధికారులు ప్రకటిస్తుంటే.. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో యథేచ్ఛగా బెల్టుదుకాణాలు కొనసాగుతున్నాయి. కొత్త మద్యం విధానం అమల్లోకి వచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే గ్రామాల్లో బెల్టుదుకాణాలు జోరందు కున్నాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో ఇట్టే అర్థమవుతుం ది. ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలోనే మద్యం షాపులు కొనసాగుతున్నాయి. వివిధ మండలంలలోని కొన్ని గ్రామంలలో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని గ్రామస్థులు ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రెండు లక్షల బెల్టు షాపు లు నిర్వహిస్తున్నారని తెలుస్తుంది.అందులో బాటిళ్లను ఎంఆర్‌పీ కంటే రూ.50 నుంచి రూ.100 వరకు ఎక్కువకు విక్రయిస్తున్నారు.. కొందరైతే వాహనాలను ఉదయం సమయంలో తీసుకువచ్చి అడ్డకూలీలకు, ఇసుక ట్రాక్టర్ల మీద వెళ్లే కూలీలకు అమ్మకాలు జరుపుతున్నారు.వివిధ ప్రాంతాల్లోని కల్లు కాంపౌండ్ల వద్ద గల కిరాణా దుకాణాల లో కల్తీమద్యం అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆ డుతున్నారని తెలుస్తోంది.అన్నిజిల్లాలలో ఈ దందా సంగతి తెలిసిన సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నిరేత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. కొందరు సిబ్బందికి ప్రత్యేకంగా వారం, నెలకు చొప్పున ముడుపులు అందుతుండడంతో ఏదైనా ఫిర్యాదురాగానే బెల్టు షాపుల నిర్వాహకులకు సమాచారం అందించి తనిఖీల విషయాలను చేరవేస్తున్నారు. దీంతో అప్రమత్తం అవుతున్న బెల్టు షాపుల వారు తనిఖీలలో ఏమీ దొరకకుండా జాగ్రత్త పడుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారిస్తేనే ఈ బెల్టుదందాకు అడ్డుకట్టప డడమే కాకుండా ప్రజల ఆరోగ్యాలకు రక్షణ కల్పించిన వార వుతారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.యువత మాత్రం నిత్యం వీనికి బానిస ఆయి ఒళ్లు గుల్ల చేసుకుని భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు.ప్రజల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటూ%శీ%ది.ఇకనయినా ప్రభుత్వం ,సంబంధిత అధికారులు దృష్టి సారించాలి.బెల్ట్ షాప్ నిర్వాహకుల మీద ఉక్కు పాదం మోపాలి.

“కామిడి సతీష్ రెడ్డి జడలపేట,జయశంకర్ భూపాలపల్లి జిల్లా.9848445134. తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు.

## పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా మట్టి గణపతి విగ్రహాలను తయారుచేసిన మదర్ తెరిసా హైస్కూల్ విద్యార్థులు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ లోని ప్రముఖ మదర్ తెరిసా హై స్కూల్ మరియు శ్రీ వెంకటేశ్వర హైస్కూల్లో మంగళవారం విద్యార్థుల చేత మట్టి గణపతులను తయారు చేసే పోటీలను పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి రామలక్ష్మి మేడం ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి మరియు నరసింహారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో పిల్లలందరూ తాము ఏర్పాటు చేసుకొనే గణేష్ మండళ్ల వద్ద కేవలం మట్టితో చేసిన వినాయక విగ్రహాలు, రసాయనాలు లేని రంగులను వినాయకులకు వాడాలని సూచించారు. నవరాత్రుల అనంతరం విగ్రహాలను చెరువులో కానీ బావిలో కానీ నిమజ్జనము చేస్తే ఆ నీటిలో ఉన్న చేపలు రొయ్యలు పీతలు తాబేలు లాంటి జంతువులకు ఎలాంటి ముప్పు ఉండదని, ఒకవేళ ప్లాస్టర్ తో చేసిన గణపతులు మరియు రసాయనాలు కలిగిన రంగులను వాడటం వలన ఆ నీటిలో ఉండే జంతువులు చనిపోతాయని, పర్యావరణానికి హాని కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మీరు ఇలా పర్యావరణానికి హాని చేయకుండా ఉండేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని కరెస్పాండంట్ రామలక్ష్మి పేర్కొన్నారు. వినాయక విగ్రహాలను ఆకర్షనీయంగా తయారు చేసిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## రాణా ప్రతాప్ నగర్ 8 వ, వార్డు లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత మున్సిపాలిటీ లోని 8వ వార్డు రాణా ప్రతాప్ నగర్ లో నెలకొన్న సమస్యలను పరిస్కరించాలని కోరతూ కాలనీ వాసులు మున్సిపాలిటీ కమిషనర్ నాగరాజు కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీ లో నెలకొన్న సమస్యలను కమిషనర్ కు వివరించారు. చండూల్ బీడీ ఫ్యాక్టరీ పడి పోవడంతో వాటిలో విషపూరితమైన పాములు సంచరిస్తున్నాయి. ఫ్యాక్టరీ ముందర ఉన్న కొన్ని కుటుంబాలకు చెందిన వారు చండూల్ ఫ్యాక్టరీ ఇళ్ళ మధ్యలో ఉన్నది. పడిపోయిన ఫ్యాక్టరీ లోకి బహిర్భూమికి పోవడం తో దుర్వాసన వెదజల్లి కాలనీ వాసులకు విషజ్వరాలు, డెంగీ, మలేరియా లాంటి వ్యాధులు సోకుతున్నాయి. బీడీ ఫ్యాక్టరీ లోకి పందులు, విష సర్పాలు, క్రిమి కీటకాలు నిత్యం సంచరిస్తున్నాయి. పడిపోయిన చండూల్ బీడీ ఫ్యాక్టరీని శుభ్రం చేసుకోవాలని ఫ్యాక్టరీ యజమానికి నోటీసులు ఇచ్చి సమస్యను పరిస్కరించాలని కోరారు.





## జిల్లాకు నూతన శిక్షణ ఐఎఫ్ఎస్ గా చిన్న విశ్వనాథ బుసరెడ్డి

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

ఆదిలాబాద్ జిల్లాకు నూతనంగా కర్ణాటక 2024 బ్యాచ్ కు చెందిన చిన్న విశ్వనాథ బుసరెడ్డి,శిక్షణ ఐఎఫ్ఎస్ గా మంగళవారం విధుల్లో చేరారు.ఈ సందర్భంగా ఆమె జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ని మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు.

# అమరచింతలో ఘనంగా మదర్ తెరిసా జయంతి వేడుకలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత మండల కేంద్రంలోనవోదయ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మదర్ తెరిసా 115 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఎస్. ఇ. శ్యాంసుందర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 1910 లో యుగో స్లేవియాలో జన్మించిన మదర్ తెరిసా పూర్తి పేరు ఆగ్నీస్ గోక్ష బాజక్షా 1950లో కలకత్తాలో మిషనరీ ఆఫ్ చారిటీని స్థాపించింది. 1979 లో నోబెల్ శాంతి పురస్కారం. 1980లో భారతరత్న బిరుదును అందుకున్నారని అన్నారు. ఆమె సేవలను కొనియాడారు.123 దేశంలో 610 సంస్థ లను స్థాపించి హెచ్ఐవి,కుష్టువ్యాధి, క్షయవ్యాదిల నివారణకు శరణాలయాల ద్వారా ఆమె సేవలందించడంలో విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. రవికుమార్, ఎస్. లక్ష్మన్న, ఏ. ఏసన్న, ఎస్. చరణ్, ఎస్. రఘు, ప్రభాకర్, బి. గోపాల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ సిలిండర్ బాధితులను ఆదుకోవాలని రాజ్ గోండు సేవ సమితి నాయకులు

సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 26 బజార్ హత్నూర్ బోథ్

బోథ్ మండలం లోని పిప్పల్దరి గ్రామంలో గ్యాస్ సిలెండర్ ప్రమాద బాధితులకు న్యాయం చేయాలనీ బోథ్ సబ్ ఇన్స్పెక్టరకి రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ నెల 3 తేదీన ఆదివారం సాయంత్రం ప్రమాదం జరిగి పిప్పల్దారి గ్రామానికి చెందిన తోడషం సోనేరావు గంగప్రసాద్ బాపూరావు లక్ష్మన్ చంద్రశేఖర్ మహేష్ లు శరీరం మొత్తం కాలిపోయి తీవ్రంగా గాయపడి సుమారు నేటికి 22 రోజులైన బాధితుల పరిస్థితి ఇంకాను ఆందోళనకరంగా ఉందని వారికి తగు న్యాయం జరిగేలా చూడాలని వారు బోథ్ ఎస్ ఐ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈకార్యక్రమంలో రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ మండల సర్పంచ్ సంఘ అధ్యక్షులు బండారి శ్రీధర్ రెడ్డి బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ రాజ్ గోండ్ సేవా సమితి డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వేశ్వర్ రావ్ తోడషం గోపాల్ కనక అమృత్ రావ్ రాము కృష్ణ మనోహర్ పాల్గొన్నారు




# దొంగ ఓట్లను తొలగించి అసెంబ్లీ ఎన్నికలకు వెళదామా?

## ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

## కాంగ్రెసోళ్లు కన్పిస్తే రాళ్లతో కొట్టేంత కోపంతో ప్రజలున్నారు

## పీసీసీ అధ్యక్షుడిపై, కాంగ్రెస్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ బండి సంజయ్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



దొంగ ఓట్లతో బీజేపీ నేతలు గెలిచారంటూ పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. "అధికారంలోకి ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కాబట్టి వెంటనే దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టండి. ఆ దొంగ ఓట్లను తొలగించాలని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయండి. ఆ తరువాత అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికల్లో వెళ్లండి. ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా. దీనికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమా?"అంటూ సవాల్ విసిరారు. పార్లమెంట్ ఎన్నికల్లో 2 లక్షల 25 వేల భారీ మెజారిటీతో గెలిపిస్తే దొంగ ఓట్లంటూ కరీంనగర్ ప్రజలను కాంగ్రెస్ అవమానిస్తోందని మండిపడ్డారు. ఈ దేశంలో 20 నెలల పాలనలో పంచాయతీలకు నయాపైసా ఇయ్యని పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ మాత్రమేనని విమర్శించారు. పంచాయతీలకు అప్పుడైనా, ఇప్పుడైనా నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమేనన్నారు. ఆ కేంద్ర నిధుల కోసమే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించుకుంటున్నారే తప్ప ఎన్నికలు జరపాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ కు లేనేలేదని అన్నారు. మంగళవారం కరీంనగర్ వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మీడియా ప్రతినిధులు కలిసి మహేశ్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించగా స్పందిస్తూ మహేశ్ గౌడ్ పైనా, కాంగ్రెస్ నేతలపైనా తీవ్రస్థాయిలో విరుచు కుపడ్డారు. ఏమన్నారంటే... మహేశ్ గౌడ్ పై నాకు వ్యక్తిగత కక్ష లేదు. ఆయన ఏం మాట్లాడారో ఆయనకే తెలియనట్లుంది. ఒక్కసారైనా వార్డు మెంబర్ గానో, ప్రజాప్రతినిధిగానో గెలిచి ఉంటే ఓట్ల చోరీ సంగతి తెలిసేది. ఆయన ఒక్కసారి కూడా వార్డు మెంబర్ గా కూడా గెలవని వ్యక్తి. ఓట్ల చోరీ సంగతి ఆయనకేం తెలుసు? కరీంనగర్ లో ఒక ఓటు వేసి జగిత్యాలలో మరో ఓటు చొప్పదండిలో ఇంకో ఓటు వేయడం సాధ్యమైతదా? ఆయన ఎట్లా మాట్లాడతారు? నన్ను కరీంనగర్ ప్రజలు 2 లక్షల 25 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించారు. ఆయనేమో దొంగ ఓట్లతో గెలిచారని చెప్పి కరీంనగర్ ప్రజలను అవమానిస్తున్నారు. నేను సవాల్ చేస్తున్నా. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కదా. దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టి వాటిని తొలగించాలని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయండి. ఆ తరువాత అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్దాం. ఒకవేళ కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా. కాంగ్రెస్ నేతలు ఊళ్లలోకి పోతే రాళ్లతో కొట్టేంత కోపంతో జనం ఉన్నారు. గ్రామ పంచాయతీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పైసా అయినా ఇచ్చిందా? నాకు తెలిసినంత వరకు 20 నెలల పాలనలో పంచాయతీలకు ఒక్కపైసా కూడా ఇయ్యని పార్టీ కాంగ్రెస్ పార్టీ. రేపు పంచాయతీ ఎన్నికలు సైతం కేంద్ర నిధుల కోసమే నిర్వహిస్తున్నారే తప్ప ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనే కాంగ్రెస్ కు లేదు. పంచాయతీలకు నిధులు ఇస్తోంది కేంద్ర ప్రభుత్వమే. మహేశ్ గౌడ్ ను చూస్తే గజిని సినిమా గుర్తుకొస్తుంది. హీరోకు 15 నిమిషాలకు మించి ఏది గుర్తుండదు. మహేశ్ గౌడ్ కూడా గజనీ లెక్క తయారైండు. ఆయనే నన్ను బీసీ అన్నడు. బండి సంజయ్ బీసీ కాబట్టే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తొలగించారని మాట్లాడిండు. ఇప్పుడు మళ్లీ ఆయనే నన్ను దేశ్ ముఖ్ అని అంటున్నడు. ఆయన ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్థం కావడం లేదు. బీసీ అంటూ బీసీ నాయకుడినే విమర్శిస్తారు. బీసీ రిజర్వేషన్ల అని చెప్పి ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తారు. బీసీని ఉప రాష్ట్రపతి చేస్తే ఆయనను ఓడగొట్టాలని చూస్తరు. ఓడిపోతారని తెలిసి రెడ్డి అభ్యర్థిని ఉపరాష్ట్రపతి బరిలో దింపుతున్నారు. చివరకు ఆ సామాజికవర్గం వాళ్లు కూడా కాంగ్రెస్ ను తిడుతున్నరు. కరీంనగర్ లో చాలా మంది మైనారిటీ ఇండ్లలో వందల కొద్ది దొంగ ఓట్లున్నాయి. వాటిని తొలగించాలని మాజీ మేయర్ సునీల్ రావు ఫిర్యాదు చేశారు. మైనారిటీ ఓట్లు ఏ పార్టీలకు పడతాయో మీకు తెలుసు. ఆ దొంగ ఓట్లు వేసుకున్నా గెలవలేకపోయిన పార్టీ కాంగ్రెస్. దొంగ ఓట్లతో గెలవాలనుకుంటే 8 ఎంపీ సీట్లు మాత్రమే బీజేపీ ఎందుకు గెలుస్తుంది. మొత్తం ఎంపీ స్థానాలను గెలుచుకునే వాళ్లం కదా? కర్నాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎట్లా అధికారంలోకి వస్తుంది? గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 8 ఎమ్మెల్యే సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి? నేను దొంగ ఓట్లతో గెలిచి ఉంటే ఎన్నికలైపోయిన వెంటనే ఎలక్షన్ కమిషన్ కు ఎందుకు ఫిర్యాదు చేయలేదు? ఇంగిత జ్ఞానం కుండా మాట్లాడితే ఎట్లా? నాకు తెలిసినంత వరకు ఆయనకు (మహేశ్ గౌడ్) భద్రత ఇవ్వడం లేదట. బండి సంజయ్ ను తిడితే బీజేపీ నాయకులు ధర్నాలు చేసి అడ్డుకుంటారు. ఆందోళనలు చేస్తారు కాబట్టి అప్పుడైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తనకు భద్రతను పెంచుతుందనే ఉద్దేశంతోనే ఆయన మాట్లాడినట్లు కన్పిస్తోంది. మతం పేరు చెప్పి ఓట్లు అడిగే బిచ్చగాళ్లు బీజేపీ నాయకులని ఆయన అంటుంటే నవ్వొస్తుంది. ఎన్నికలున్నా లేకున్నా హిందూ సమాజం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం బరాబర్ బీజేపీ కొట్లాడతది. బైంసాలో పేద హిందువుల ఇండ్లను తగలబెట్టినప్పుడు ఈ కాంగ్రెసోళు ఎటు పోయారు? గోహత్యలు జరుగుతుంటే ఎటు పోయారు? అనేక మంది హిందువులపై పీడీ యాక్టులు పెట్టి వేధిస్తుంటే ఎందుకు మాట్లాడటం లేదు? మక్కా యాత్రకు పోయే ముస్లింలకు డబ్బులిచ్చి అన్ని సౌకర్యాలిచ్చి పంపుతున్నారు. అయ్యప్ప భక్తులను పట్టించుకోరు. చివరకు గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలంటే రోడ్డుకు అడ్డం ఉందని, సౌండ్ పెట్టొద్దని, ర్యాలీలు చేయొద్దంటూ రకరకాల షరతులు పెడుతూ ఇబ్బంది పెడుతున్నరు. మేం బరాబర్ గణేశ్ ఉత్సవాల్లో సౌండ్ పెడతాం. చట్టానికి లోబడి ఉత్సవాలు జరుపుకుంటాం. ఓట్ల కోసం బిచ్చమెత్తుకునే బతుకు కాంగ్రెస్ దే. ఎన్నికలొస్తున్నయంటే టోపీలు పెట్టుకుని మసీదులకు పోయి ప్రార్ధన చేస్తున్నట్లు నటించడమే కాదు జీవించే పార్టీ కాంగ్రెస్. ఇఫ్తార్ విందులిస్తూ నటించేది కాంగ్రెస్ నేతలు. సనాతన ధర్మం, హిందు ధర్మ పరిక్షణ కోసం మాట్లాడితే బిచ్చమెత్తుకున్నట్లా? అట్లయితే నేను చెబుతున్నా..నేను కరీంనగర్ ఎంపీగా గెలిచానంటే అది హిందూ ఓట్లతోనే. ఆ విషయాన్ని బరాబర్ చెబుతా. గల్లా ఎగరేసుకుని గర్వంగా చెబుతా తెలంగాణలోనూ హిందూ ఓటు బ్యాంకును తయారు చేస్తాం. కేంద్ర హోం బాధ్యతలు చూస్తున్న బండి సంజయ్ రోహింగ్యాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని కొందరు అవగాహన లేని ఫాల్తుగాళ్లు మాట్లాడుతున్నరు. రోహింగ్యాలు 2014కు ముందు ఇతర దేశాల నుండి అక్రమంగా వలస వచ్చారు. అప్పుడు అధికారంలోకి ఉన్నది కాంగ్రెస్సే. మోదీ ప్రభుత్వం వచ్చాక అక్రమ వలసను నిరోధించేందుకు సరిహద్దు ప్రాంతాల్లో ఫెన్సింగ్ నిర్మిస్తోంది. లా అండ్ ఆర్డర్ రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉంటోంది. రోహింగ్యాలను పంపాలని చెబుతుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు సహకరించలేదు. పైగా ఓటు బ్యాంకు కోసం ఓటర్ కార్డులిచ్చి, రేషన్ కార్డులిచ్చి, ఇండ్లు ఇచ్చి వాళ్లను పెంచి పోషిస్తున్నరు. పాకిస్తాన్ నుండి వచ్చి రోహింగ్యాలు ఇండియాకు, పాకిస్తాన్ కు యుద్ధం జరిగితే ఎవరికి మద్దతిస్తారు? పాకిస్తాన్ కు మద్దతిచ్చే వాళ్లను ఓటు బ్యాంకు కోసం పెంచి పోషిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏమనాలి? కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక అక్రమ వలసలు లేకుండా నిరోధిస్తున్నాం. పాస్ పోర్టు, వీసా గడువు ముగిసిన తరువాత విదేశీయులందరినీ వాళ్ల దేశాలకు పంపిస్తున్నాం. ఇది తెలియని మూరు?లు బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ఉన్నారు కదా...ఆయనెందుకు రోహింగ్యాలపై చర్యలు తీసుకోలేదంటూ మూర?ంగా మాట్లాడుతున్నరు. వాళ్లు ఈ ముందు ఈ విషయాలు తెలుసుకుంటే మంచిది.

# వన్వాట్ లో డ్రై డే

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్

అంకోలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లోని మామిడిగూడ సబ్ సెంటర్ పరిధిలో వన్వాట్ గ్రామములో డ్రై డే కార్యక్రమం నిర్వహించ్చి నట్టు హెల్త్ సూపర్ వైజార్ బొమ్మెత సుభాష్ తెలిపినారు, గ్రామములో ఇంటింటికి తిరిగి నిల్వనీటిని పారాపోఇంచడం జరిగింది అలాగే అంగన్వాడీ సెంటర్ ను పరిశీలించి పిల్లలకు ఇచ్చే ఫుడ్ ను పరీక్షించి వారి విజిట్ రికార్డ్ చూడటం జరిగింది,కార్యక్రమం లో సూపర్ వైజార్ బొమ్మెత సుభాష్, హెల్త్ అసిస్టెంట్ ప్రేమసింగ్ పవర్, అంగన్వాడీ టీచర్ సమీమా, ఆశా సుమిత్ర పాల్గొన్నారు,



# ఆర్టీసీ సేవలు వినియోగించుకోండి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

ప్రజలు ఆర్టీసీ సేవలు వినియోగించుకోవాలని ఆర్మూర్ డిపో మేనేజర్ రవికుమార్ కోరారు. బాల్కొండ మండలం కిసాన్ నగర్ లో మంగళవారం జరిగిన ప్రయాణికుల సదస్సులో ఆయన మాట్లాడారు. కిసాన్ నగర్ లోని రెండు బస్టాండ్లలో అన్ని డిపోలకు చెందిన బస్సులు ఆపుతున్నట్లు ఆయన చెప్పారు. ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని డిఎం కోరారు. ప్రయాణికుల సమస్యలను గ్రామస్తులు విన్నవించారు. గ్రామ కార్యదర్శి రేణుకాదేవి, వీడీసీ అధ్యక్షులు అశోక్, హనుమంతు, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు మనోహర్, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ..

## గణపతి విగ్రహ పంపిణీ మౌనిష్ రెడ్డి సైన్యం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్

వినాయక చవితిని పురస్కరించుకొని సామాజిక వేత్త, అభ్యుదయ వాది ముడుపు మౌనిష్ రెడ్డి అదిలాబాద్ లోని తిరుమల పెట్రోల్ పంప్ దస్నాపూర్ లో మంగళ వారం వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ సంస్కృతి పర్యావరణ సంస్కృతి అని, భారతీయ సంస్కృతికి ప్రకృతికి అవినాభావ సంబంధం ఉందని, ప్రజలందరూ కూడా పర్యావరణ పరిరక్షణ కు పాటు పడాలి అని పిలుపునిచ్చారు,



## వివేకానంద పాఠశాల, సోనాలలో విద్యార్థులచే మట్టి గణపతి తయారి

సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 26 బజార్ హత్నూర్

సొనాల మండల కేంద్రం లోని వివేకానంద పాఠశాల విద్యార్థులు మట్టితో విగ్రహాలు చేయడం విద్యార్థుల సృజనాత్మకతను,చేతి నైపుణ్యాలను పెంపొందిస్తుంది విద్యార్థులు తమ చేతులతో విగ్రహాలను తయారు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటారు.తమ చేతులతో తయారు చేసిన గణేశుడిని పూజించడం ద్వారా విద్యార్థులు పండుగ యొక్క ఆనందాన్ని రెట్టింపు చేసుకోగలరు అని ఈసందర్భంగా ఉపాధ్యాయులు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..



## బోథ్ నుండి అడెల్లి వెళ్లే రోడ్డు దుస్థితి

సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 26 బజార్ హత్నూర్ బోథ్

బోథ్ మండల కేంద్రం నుంచి బోథ్ అడెల్లి వెళ్లే ప్రధాన రహదారి దురస్థితి వర్షాలకు మొత్తం రహదారి బురదగా మారి కొని కొని చోట మోకాళ్లు లోతు దిగబడుతుంది అని సమీప గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వర్షం కురిసినప్పుడు ఆ రహదారి పైన మోటార్ సైకిల్ గాని ఆటోలు గానీ వెళ్లలేని పరిస్థితి ఉంది ఎప్పుడు వర్షం పడినా ఇదే పరిస్థితి దసరా తర్వాత అడెల్లి పోచమ్మ తల్లి మొక్కులు తీర్చడానికి అదిలాబాదు నియోజకవర్గం బోథ్ నియోజకవర్గ ప్రజలు ఈ రహదారిగుండని వెళ్తారు కాబట్టి ఈ రోడ్డు దుస్థితి పై నాయకులు మారుతున్న ప్రభుత్వాలు మారుతున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందనంగా మారింది ప్రధాన రహదారి పరిస్థితి ఇకనైనా పంచాయతీరాజ్ శాఖ లేదా రోడ్ల భవనాల శాఖ అధికారులు స్పందించి రోడ్డు బీ టి వేసి తమ కష్టాలు తీర్చగలరు అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు



## ఘనంగా చిట్టెం నర్సిరెడ్డి జయంతి

### విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కృష్ణ మండల బిఆర్ఎస్ నాయకులు

సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణ పేట జిల్లా

మక్తల్ మాజీ శాసన సభ్యులు దివంగత నేత చిట్టెం నర్సిరెడ్డి జయంతి వేడుకలను మండలంలోని టై రోడ్డులో మంగళవారం ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కృష్ణ మండల బిఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకుడు శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ దివంగత మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి ప్రజల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న గొప్ప ప్రజానాయకుడు,వారి ఆలోచనలు, ప్రజల పట్ల చూపిన మమకారం, నిస్వార్థ సేవా తత్పరత నేటికీ అందరికీ స్ఫూర్తిదాయకం.అయన రాజకీయ జీవితం మొత్తం ప్రజల సంక్షేమం కోసం అంకితమై ఉండటం గర్వకారణం అని అన్నారు.ఆయన చూపిన మార్గంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి నడుస్తూ,ప్రజలకు అంకితభావంతో సేవ చేస్తున్నారని మన కృష్ణ మండ లంలోని ఆయన సేవలను గుర్తుంచుకోవాలన్నారు. జయంతి సందర్భంగా హిందూపూర్ ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి విద్యార్థులకి నోట్ బుక్స్ అలాగే పెనులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వై.శివప్ప, తిప్పయ్య, రాజప్ప గౌడ,సురేష్ గౌడ్,బాలప్ప, సంతోష్ కుమార్,భీమ్,గిర్నీ శంకరప్ప, సురేష్,తిమ్మన,లింగప్ప,వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ ని కలిసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 26 బజార్ హత్నూర్



ఎర్రవల్లిలోని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ మరియు బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ భూక్యా జాన్సన్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపి స్థానిక సంస్థల ఎన్నికలపై మరియు పార్టీ స్థితిగతులపై చర్చించారు.

# తలదించుకుని చదవండి..

## భవిష్యత్తులో తలెత్తుకునేలా బతుకతారు

### వేములవాడలో సైకిళ్ల పంపిణీలో కేంద్ర మంత్రి బండి సంజయ్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగినంత కాలం ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ లో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తానని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. ఓట్ల కోసం, పేరు కోసం సైకిల్ ఇవ్వడం లేదని, విద్యార్థుల రెగ్యులర్ గా స్కూల్ కు వెళ్లి బాగా చదువుకుని భవిష్యత్తులో బాగుపడాలనే ఉద్దేశంతోనే విద్యార్థులందరికీ సైకిళ్లను ఇస్తున్నానని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు పేదరికంతో పడే ఇబ్బందులకు తనకు తెలుసునని అన్నారు. తాను కూడా పేద కుటుంబం నుండే వచ్చానని, ఆ బాధలు అనుభవించానని అన్నారు. వేములవాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'మోదీ గిఫ్ట్' పేరుతో నిర్వహించిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి తోపాటు అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ, డీఈవో తోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, మాజీ అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గ ప్రజలు నాకు అత్యధిక మెజారిటీ ఇచ్చారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆశీస్సులతో మీకు సేవ చేసే అవకాశం దక్కింది. రాజరాజేశ్వర స్వామి నైవేద్యంగా భావిస్తూ సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. ఎందుకంటే కరీంనగర్ ప్రజలు నన్ను ఎంపీగా గెలిపించాక బీజేపీ నాయకత్వం నాకు రాష్ట్ర అధ్యక్షుడిని చేసింది. ప్రజాసంగ్రామ యాత్రతో 150 రోజులపాటు 1600 కిలోమీటర్లపైగా పాదయాత్ర చేసిన. యాత్రలో రైతులు, విద్యార్థులు, యువత, ఉద్యోగస్తుల, మహిళల కష్టాలు కళ్లారా చూసిన. బీజేపీ అధికారంలోకి ఆ కష్టాలను తొలగించాలని భావించినం. పాదయాత్ర చేస్తున్న సమయంలో నిర్మల్ నియోజకవర్గంలోని ఓ ఊరికి వెళ్లి కూలీలను కలిసిన. ఆ పక్కనే ఉన్న గుడిసెను చూసిన. అది కూలిపోయే గుడిసె. ఆ ఇంట్లో ముసలమ్మ, ఓ మానసిక వికలాంగుడైన బాలుడు ఉన్నాడు. స్కూల్ కు వెళ్లడం లేదని అతనిని పిచ్చోడిగా ముద్ర వేశారు. కానీ ఆ బాబును చూస్తే చాలా యాక్టివ్ గా కన్పించిండు. అతనిని పిలిచి నువ్వు స్కూల్ కు పోవాలంటే ఏం చేయాలి? నీ ఫ్రెండ్స్ ఎవరు? అని అడిగిన. అప్పుడు సార్... నా ఫ్రెండ్స్ అందరి దగ్గర సైకిళ్లున్నాయి. నేను సైకిల్ తొక్కాలని వెళితే దగ్గరకు రానీయడం లేదు. అందుకే నాకు స్కూల్ కు వెళ్లాలన్పించడం లేదు. అని అంటే సైకిల్ ఇప్పిస్తే స్కూల్ కు వెళతావా? అని అడిగితే ఎగిరి గంతేసి వెళతానని చెప్పారు. నేను వెంటనే సైకిల్ షాపుకు తీసుకుని సైకిల్ ఇప్పించా. అప్పటి నుండి ఆ అబ్బాయి రెగ్యులర్ గా స్కూల్ కు వెళు తున్నాడు. నా పాదయాత్రలో వేలాది మంది పిల్లలకు చెప్పులు కూడా లేకుండా ఎండలో తిరిగిన దృశ్యాలు కన్పించినయ్. 50 శాతం పిల్లలే కారణం. వాళ్లే నాకు ఓట్లేయించి గెలిపించారు. ప్రజాసంగ్రామ యాత్రలో చాలా మంది పిల్లలకు చెప్పులు లేకుండా ఎండలో నడిచి వెళ్లడం చూసిన. దాదాపు 10 వేల మందికి చెప్పులు కొనిచ్చిన. పేదరికం ఎంత దారుణంగా ఉందో నాకు తెలుసు. కళ్లారా చూసిన. ఆ బాధలు అనుభవించిన. నేను కూడా పేద కుటుంబం నుండే వచ్చిన. శిశు మందిర్ స్కూలులో చదువుకున్నా. మా నాన్న టీచర్. కష్టపడి మమ్ముల్ని చదివించారు. ఇయాళ మిమ్ముల్ని చూసుకోవడానికి నరేంద్రమోదీ ఉన్నారు. కానీ ఆనాడు మమ్ముల్ని ఎవరూ పట్టించుకోలేదు. నాకు తెలుసు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు స్కూల్ కు వెళ్లాలంటే ఇంటి నుండి చాలా దూరం నడిచి వెళ్తున్నారని. ఆటోలు, బస్సుల్లో వెళదామంటే పైసలుండవు. సొంతంగా బండి కొనే స్థోమత ఉండదు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ పిల్లలకు స్పెషల్ క్లాస్ లు ఉంటాయి. దీంతో చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సైకిళ్ల పంపిణీని చేపట్టినం. ఈ సైకిళ్ల పంపిణీ కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, చొప్పదండి, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో పూర్తయింది. ఈరోజు వేములవాడ, మానకొండూరు నియోజకవర్గాల్లో పంపిణీని ప్రారంభిస్తున్నం. సైకిళ్ల పంపిణీపై దేశవ్యాప్తంగా సానుకూల చర్చ జరుగుతోంది. సైకిళ్లు అందుకున్న విద్యార్థులు చాలా సంతోషంగా ఉన్నారు. సమయానికి క్లాసులకు హాజరవుతున్నారు. డ్రాపవుట్స్ తగ్గుతోంది. విద్యార్థులంతా ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఎంచుకోవాలి. దాని కోసం కష్టపడాలి. నేను కష్టపడి లక్ష్యాన్ని ఎంచుకున్నాను కాబట్టే 30 ఏళ్లుగా ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నా. రెండు సార్లు ఎంపీగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన. ఇప్పుడు కేంద్రమంత్రిగా సేవలందిస్తున్నా. మీరంతా కష్టపడండి. తల్లిదండ్రులు మీకోసం పడుతున్న కష్టాలను గుర్తుంచుకోండి. తలదించుకుని చదవండి. తల ఎత్తుకునేలా ఉన్నత స్థానానికి చేరుకోండి. పట్టుదల, క్రమశిక్షణ, లక్ష్యం ఉంటేనే సక్సెస్ అవుతారనే విషయాన్ని గుర్తుంచుకోండి. దీనికి బాబాసాహెబ్ అంబేద్కరే పెద్ద ఉదాహరణ. తినడానికి తిండిలేక పేదరికంలో ఉంటూ అంటరానివాడి అని హేళన చేసినా పట్టించుకోలే. అన్నీ దిగమింగుకుంటూ ఉన్నత చదువులు చదివి గొప్ప రాజ్యాంగాన్ని అందించి ఈ దేశ తలరాతనే మార్చేశారు. నరేంద్రమోదీ కూడా అంతే. పేదరికం నుండి వచ్చి చాయ్ అమ్ముకుంటూ ఎదిగిన నాయకుడు. ఈరోజు ప్రధాని అయ్యాక భారత్ ను ప్రపంచంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. విద్యపట్ల మోదీ ప్రభుత్వానికి ఎంతో చిత్తశుద్ధి ఉంది. యూపీఏ హయాంలో (2014-15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728 కోట్లు మాత్రమే కేటాయిస్తే... ఈ ఒక్క ఏడాదే(2025-26) 1 లక్షా 28 వేల 650 కోట్ల రూపాయలు కేటాయించింది. మోదీ 11 ఏళ్ల పాలనలో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8 లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశారు. మోదీ ప్రభుత్వం వచ్చాక విద్యా రంగంలో వచ్చిన మార్పులను ఒక్కసారి గమనించండి. భేటీ బచావో భేటీ పడావో, సమగ్ర శిక్షా అభియాన్ సహా కేంద్రం విద్య కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను, నవోదయ, ఏకలవ్య, సైనిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నారు.నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నంత కాలం ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ లో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తా. ఓట్ల కోసం, పేరు కోసం సైకిల్ ఇవ్వడం లేదు. విద్యార్థుల రెగ్యులర్ గా స్కూల్ కు వెళ్లి బాగా చదువుకుని భవిష్యత్తులో బాగుపడాలనే ఉద్దేశంతోనే సైకిళ్లను ఇస్తున్నా. త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్ కేజీ నుండి 6వ తరగతి వరకు 'మోదీ కిట్స్' ను పంపిణీ చేస్తాం. ఒక స్కూల్ బ్యాగ్ తోపాటు వాటర్ బాటిల్, పెన్ను, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు, రబ్బర్ ను 'మోదీ కిట్స్' పేరుతో అందిస్తా. తప్పనిసరిగా వినియోగించుకుని బాగా చదువుకుని రాణించాలని విద్యార్థులను కోరుతున్నా.

## సద్గురు పులాజి బాబా జన్మదిన వేడుకలకు తరలిరండి.

### పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్

ఆధ్యాత్మిక గురువు శ్రీ సిద్ధ యోగ మహా పీఠాధిపతి పట్నాపూర్ కి చెందిన పరమహంస సద్గురు పులాజి బాబా 101వ జన్మదిన మహోత్సవానికి తరలిరావాలని శ్రీ సిద్దేశ్వర సంస్థాన్ పాట్నాపూర్ కార్యవర్గ సభ్యులు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రం అందించి ఆయనచే పోస్టర్లను ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్ర రాష్ట్రాల లతోపాటు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు, సామాజిక కార్యకర్తలు తరలిరానున్నట్లు జిల్లా కలెక్టర్ గారికి సుకుమార్ పేట్కులే వివరించి చెప్పారు. ఈ సందర్భంగా బాబా గారి సంక్షిప్త జీవిత చరిత్ర ను కలెక్టర్ గారికి సుకుమార్ పెట్కులే వివరిస్తూ బాబా గారి సమాధి మందిరము పట్నాపూర్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఉన్నప్పటికీ బాబా గారు తపస్సు చేసిన దామాజీ డోహ్ సరస్సు మాత్రం ఆదిలాబాద్ జిల్లా నార్నూరు మండలంలోకి వస్తుందని వివరించారు. ఆ తర్వాత సుకుమార్ పెట్కులే మాట్లాడుతూ తాను గత 25 సంవత్సరాల క్రితం రాసిన హిందీ దోహేలతో తయారు చేసి ముద్రించిన "శ్రీ సంత్ పులాజి బాబా శతక దోహావలి" పుస్తకము మరియు ఆడియో, వీడియో కేసెట్లను ఆగస్టు 30న బాబా గారి అధికారిక జన్మదినోత్సవ కార్యక్రమంలో ప్రముఖ అతిథులచే ఆవిష్కరింప చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ ఆల్బమ్ హిందీ, మరాఠీ, తెలుగు భాషల్లో ఉంటుందని దేశవ్యాప్తంగా ఉన్న సద్గురు పులాజి బాబా గారి భక్తుల సౌకర్యం గత రెండు నెలలుగా శ్రమించి ఈ ఆడియో వీడియో క్యాసెట్ లతో పాటు పుస్తకాన్ని ప్రచురింపజేసి విడుదల చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ గారిని కలిసిన వారిలో డిసిసిబి చైర్మన్ అడ్డీ భోజా రెడ్డి ఆంధ్ ఆదివాసి సమాజ్ అధ్యక్షులు కైలాస్, సామాజిక కార్యకర్త కార్యవర్గ సభ్యులు విష్ణు ముకాడే దత్తు తదితరులు ఉన్నారు.



## ఏకగ్రీవంగా ఎన్నికైన ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గం

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

సంఘటిత శక్తి తోనే అభివృద్ధి సాధ్యమని,జర్నలిస్టులు ఐక్యాంగా ఉండి సంఘ అభివృద్ధి తో పాటు,సమజాభివృద్ధికి తోడ్పాటు నందించాలని అసిస్టెంట్ కలెక్టర్ సలోని ఛాబ్రా అన్నారు.ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆదిలాబాద్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది.స్థానిక ప్రెస్ క్లబ్ లో ఉదయం నుండే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ చేపట్టారు.అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులతో పాటు ఉపాధ్యక్షులు,కోశాధికారి పదవులకు నామినేషన్లను స్వీకరించగా,అధ్యక్షులుగా అన్నొజుల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా ఏ.దత్తాత్రి, ఉపాధ్యక్షులుగా కె.కిరణ్,కోశాధికారిగా అవునూరి శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా ఏ.నవీన్ కుమార్,సహాయ ఎన్నికల అధికారిగా సంజయ్ వ్యవహరించారు.ఈ సందర్బంగా శిక్షణ కలెక్టర్ సలోని ఛాబ్రా మాట్లాడుతూ ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ మీడియా ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తుందని అన్నారు.ప్రెస్ క్లబ్ అభివృద్ధికి నూతన కార్యవర్గం పాటు పడాలని అన్నారు.జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.అనంతరం నూతన అధ్యక్షులు అన్నొజుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.రానున్న రోజుల్లో క్లబ్ ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఇండ్ల స్థలాల కేటాయింపుకు కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు,ప్రెస్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.



# దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

## : చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్ద తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల రుణ మాఫీ వర్తింప చేస్తున్నామని, 33 కోట్ల చేనేత రుణాలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో మాఫీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 2500 మెట్రిక్ టన్నుల నూలు 100 సోసైటీలకు సరఫరా చేయడం జరిగిందని వెల్లడించారు. నేతన్న చేయూత, నేతన్న పొదుపు, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలను జమ చేస్తున్నామని అన్నారు. ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఉచిత ప్రయాణానికి 6680 కోట్ల రూ.లు చెల్లించిందని, మహిళలకు 200 కోట్ల జిరో టికెట్లు జారీ చేశామని, మనల్ని చూసి పక్క రాష్ట్రాలు కూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయని అన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాళ్ల 500 రూ.ల బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలతో దేశంలో 2 కోట్ల 80 లక్షల ట్రిప్ టన్నుల ధాన్యం పండిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి తెలిపారు. దేశానికే తెలంగాణ రాష్ట్రం మోడల్ గా నిలిచిందని అన్నారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేసామని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని, అన్ని రకాల పరిశ్రమలు, గృహ అవసరాలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వస్త్ర పరిశ్రమలు ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. మహిళలు గౌరవంగా స్వీకరించేలా నాణ్యమైన చీరలు తయారు చేయాలని 450 రూపాయలు ఒక్క చీర పై ఖర్చు చేస్తూ 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు రెండు చీరలు చొప్పున పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, చేనేత పవర్ రూం కార్మికులను ఆదుకోవాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారని అన్నారు. ప్రభుత్వం ఆర్థిక స్థితిగతులను బాగు చేస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. విద్య పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. 6 నుంచి ఇంటర్ వరకు సంక్షేమ గృహాల్లో చదివే పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ధార్మిక కార్మిక క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. నేత కార్మికుల కష్టాలు తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు. వస్త్ర పరిశ్రమలో 352 కోట్ల రూ.ల బకాయిలను రేవంత్ సర్కార్ చెల్లించిందని అన్నారు. చేనేత కార్మికులకు పని కల్పించాలనే లక్ష్యంతో 270 కోట్ల రూ.ల విలువ గల బట్ట ఉత్పత్తి ఆర్డర్లను ప్రభుత్వం అందించిందని వెల్లడించారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ చీరల ఉత్పత్తి బకాయిలు దాదాపు 350 కోట్ల రూ.లను ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలోని మహిళలకు 2 నాణ్యమైన చీరలు అందించాలని నిర్ణయించి, ఆ చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు కేటాయించామని అన్నారు. వేములవాడ లో 50 కోట్ల రూపాయల ఖర్చు చేసి నూలు డిపో ఏర్పాటు చేశామని అన్నారు. నేతన్న పొదుపు, నేతన్న బీమా, నేతన్నలకు లక్ష రూ.ల రుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖల ఆర్డర్లను ఇప్పిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద ఉత్పత్తి చేసే ఆర్డర్లతో ఒక్కో కార్మికుడికి నెలకు 20 వేల నుంచి 25 వేల వరకు ఆదాయం వస్తుందని వివరించారు. ఆర్డర్లు సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, నేతన్న పొదుపు (త్రిఫ్ట్) పథకం క్రింద జిల్లాకు చెందిన 4963 మంది వస్త్ర పరిశ్రమ కార్మికులకు 24 కోట్ల 80 లక్షల రూపాయలను, నేతన్న బీమా ఉండి మరణించిన 12 చేనేత కార్మికుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున పరిహారం చెక్కులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ కింద రుణాలు రెన్యువల్ చేస్తున్నామని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, చేనేత జౌళి శాఖ జేడీ ఎస్వీ రావు, ఏడీ రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, నేత కార్మికులు, ఆసాములు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆగమ శాస్త్రము ప్రకారం ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు

## : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణను వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



ఆగమ శాస్త్ర ఆధారంగా ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ ఆలయ ప్రాంగణం ఓపెన్ స్లాబ్ హాల్ నందు రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ ను వివరిస్తూ నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, లతో కలిసి పాల్గొన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్కిటెక్చర్ (వాస్తు శిల్పి) సూర్య నారాయణ మూర్తి వివరించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి ప్రణాళికను భక్తులకు, ప్రముఖులకు పారదర్శకంగా తెలియ జేయడం జరిగిందని అన్నారు. రాబోయే రోజులలో పెరిగే భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకుని రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి ప్రణాళికలను డీ.జీ.పీ.ఎస్, డ్రోన్ సర్వే ఆధారంగా తయారు చేశామని తెలిపారు. మహా శివరాత్రి, సమ్మక్క సారలమ్మ జాతర వంటి సమయాల్లో పార్కింగ్ సమస్య ఉత్పన్నం కాకుండా జగిత్యాల రోడ్డు వైపు 20 ఎకరాలు ముందుగానే గుర్తించి పెట్టామని అన్నారు. చారిత్రాత్మక ప్రాధాన్యత, పౌరాణిక ప్రాధాన్యత ఉన్న ఉప ఆలయాలు యధావిధిగా కొనసాగుతాయని, ఆలయ విస్తరణ అభివృద్ధి పనులను ఆగమ శాస్త్రం ప్రకారం చేపట్టడం జరుగుతుందని, శృంగేరి పీఠం అనుమతి తో ఎటువంటి పొరపాట్లు జరగకుండా పక్కా ప్రణాళిక తయారు చేశామని అన్నారు. రాజన్న ఆలయం ముందు రావి చెట్టు, నాగిరెడ్డి మండపం, దక్షిణామూర్తి, సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ స్వామి, రాజ గోపురం యధావిధిగా కొనసాగుతూ చుట్టు మహా మండప నిర్మాణం ఉంటుందని, కోటిలింగాల మండపం పూర్తి స్థాయిలో పునర్నిర్మిస్తామని, అక్కడ వీరభద్రుడు యధావిధిగా కొనసాగు తుందని తెలిపారు. ఆలయ విస్తరణ 4.6 ఎకరాలలో ఉంటుందని, మాస్టర్ ప్లాన్ డెవలప్మెంట్ ఏరియా 33 ఎకరాల వరకు ఉంటుందని అన్నారు. ఆలయ విస్తరణలో షాపులు కోల్పోయే వారికి భవిష్యత్తులో కేటాయించేందుకు హరిహర షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని, ఇటీవల ఆలయ రోడ్డు విస్తరణ పనులు మొదలయ్యాయని అన్నారు. వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి 110 కోట్లకు టెండర్లు పిలిచామని, వీటిలో ఆలయ విస్తరణకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి విడత కింద 76 కోట్లు, అన్నదాన సత్రం నిర్మాణానికి 35 కోట్లు కేటాయించడం జరిగిందని, 2025-26 ఆర్థిక సంవత్సరంలో రెండవ విడత కింద 285 కోట్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఆలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కైంకర్య సేవలు, ఏకాంత, ఇతర సేవలు యధావిధిగా నిరంతరాయంగా కొనసాగుతాయని, మహా మండపం నిర్మాణం పూర్తి చేసిన తర్వాత కుంభాభిషకం చేసి త్వరగా స్వామి దర్శనం భక్తులకు కలిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు జరిగే సమయంలో వేములవాడ క్షేత్రంలో భీమేశ్వర ఆలయంలో భక్తులకు దర్శనం ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఆలయ విస్తరణలో భాగంగా 30 మంది మీడియా మిత్రులు కూర్చునే విధంగా మీడియా పాయింట్, 6 పడకల ఆసుపత్రి ఉండేలా చూడాలని ప్రభుత్వ విప్ వాస్తు శిల్పి కు సూచించారు. ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ, ఆలయ పునర్నిర్మాణం ప్రణాళికను తెలియజేస్తూ, ప్రజలకు ఉన్న సందేహాలు అపోహాలను తొలగించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఆగమ శాస్త్రం ప్రకారం అభివృద్ధి ప్రణాళిక తయారు చేశామని అన్నారు. వేములవాడ ఆలయ నిర్మాణాలు వాస్తు ప్రకారం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఆలయ రొడ్డు విస్తరణ భూ సేకరణ పూర్తి చేశామని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం మరో 36 గుంటల సేకరణకు చర్యలు చేపడతామని అన్నారు. సమావేశానంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు, దేవదాయ శాఖ సలహాదారు గోవింద్ హరి, ఆలయ ఇన్చార్జి ఈ.ఓ.రాధాబాయి, వివిధ పార్టీల నాయకులు పుర ప్రముఖులు ప్రజలు పురోహితులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాలనే వాడుదాం కార్పొరేటర్ పుష్పానగేష్

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

ప్రజలందరూ పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని రామచంద్రాపురం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పానగేష్ అన్నారు బుధవారం వినాయకచవితి సందర్భంగా రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ కార్పొరేటర్ వార్డ్ కార్యాలయంలో జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రామచంద్రాపురం కార్పొరేటర్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబెర్ పుష్పానగేష్ దంపతులు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు ఎస్ఎస్ కేశవులు కాంగ్రెస్ నాయకులు మావిన్ గౌడ్ ఆత్మ కమిటీ డైరెక్టర్ కావలి నగేష్ పీటర్ ఎల్వర్తి మల్లేశం రాజేష్ సామ్రాట్ మల్లేష్ శ్రీనివాస్ హన్మంతు రమేష్ రఫీ నాయుడు కాలనీ వాసులు వీర్శెట్టి ప్రభాకర్ రెడ్డి నరేంద్ర బాబు లక్ష్మణ్ యాదవ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# వరద బాధితులకు బాలవికాస ఆపన్న హస్తం.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్

గత వారం రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకి ఇళ్లల్లోకి నీళ్లు చేరిన వారికి తలమడుగు మండలం సుంకిడి ఉన్నత పాఠశాల ఆవరణలో బాల వికాస కేంద్ర సమన్వయకర్త ప్రసూన్ రెడ్డి ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులను సరఫరా చేశారు. సుంకిడి గ్రామంలోని మొత్తం ఇళ్లల్లోకి నీరు వచ్చిన 40 కుటుంబాలను గ్రామపంచాయతీ వారు గుర్తించి లిస్టు అందించగా అమెజాన్ కంపెనీ ఆధ్వర్యంలో పంపించిన నిత్యవసరాల కిట్టులను ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాస్ స్వామి హిందీ ఉపాధ్యాయులు సుకుమార్ పేట్కులే గ్రామస్తులతో లతో కలిసి ప్రసూన్ రెడ్డి సరుకులను అందజేశారు. బాలవికాస కేంద్ర మరియు అమెజాన్ కంపెనీ సేవలను ఆపదలో ఆదుకున్నందుకు బాధితులు ప్రశంసించారు. మానవతా దృక్పథంతో సాటి మనిషికి ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం చాలా గొప్ప విషయమని వక్తలు కొనియాడారు




# మోదీజీ కానుక పేరుతో బండి సంజయ్ సైకిళ్ళు -ఎమ్మెల్సీ అంజిరెడ్డి

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కానుక పేరుతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ బడుల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చేపట్టిన ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో మంగళవారం వేములవాడ మానకొండూర్ లో జరిగిన కార్యక్రమాల్లో ఉమ్మడి మెదక్ నిజాంబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ కానుక పేరుతో బండిసంజయ్ ఇస్తున్న సైకిళ్లను సద్వినియోగం చేసుకుంటూ చదువుల్లో రాణించాలని కన్నవారి ఆశలను ఆకాంక్షలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు



# పాఠశాలలో మట్టి గణపతులకు పూజలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలంలోని శ్రీ భాష్యం పాఠశాలలో మంగళవారం హెచ్ఎం భూస రత్నాకర్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు తయారు చేసి, విగ్రహాలను పూజించారు. వాతావరణ కాలుష్యాన్ని, నీటి కాలుష్యాన్ని నివారిద్దామని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మహిళా, శిశు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి
## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 26 :**

మహిళా, శిశు సంక్షేమం కోసం నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, సంపూర్ణ లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో మంగళవారం సాయంత్రం మహిళా, శిశు సంక్షేమ శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, సమకూర్చాల్సిన వసతులు, సిబ్బంది ఖాళీలు, సొంత భవనాల నిర్మాణాల స్థితిగతులు తదితర అంశాలపై చర్చించి, ఐ.సీ.డీ.ఎస్ అధికారులకు సూచనలు చేశారు. చిన్నారుల కోసం అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు అన్ని సేవలు అందిస్తున్నందున మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతల సంపూర్ణ ఆరోగ్యం పై దృష్టిని కేంద్రీకరించాలని, వారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ జరపాలన్నారు. పిల్లల బరువు, ఎత్తు, లోప పోషణ తదితర అంశాలను నిరంతరం పరిశీలిస్తూ, అవసరమైన వారికి వైద్య సేవలు, అదనపు పోషకాహారం వంటివి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. బరువు తక్కువగా ఉంది, అనారోగ్యంతో ఉండే పిల్లలను పీ.హెచ్.సీలకు రెఫర్ చేయాలని సూచించారు. సీడీపీఓలు, సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, అంగన్వాడి కేంద్రాల పనితీరు మెరుగుపడేలా చొరవ చూపాలన్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుకుంటూ, ప్రతి అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు నాణ్యమైన సేవలు అందేలా చూడాలన్నారు. విద్య, వైద్యారోగ్యం తదితర శాఖలతో సమన్వయం పెంపొందించుకుని, మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలు సంపూర్ణంగా అమలయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. కాగా, జిల్లాలో 1501 అంగన్వాడి కేంద్రాలకు గాను, 494 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయని, 610 అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, మరో 397 కేంద్రాలు అద్దె భారం లేకుండా వివిధ భవనాలలో నిర్వహించబడుతున్నాయని జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ కలెక్టర్ దృష్టికి తేగా, నూతనంగా మంజూరైన అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ వంటి వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీ కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని, డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాలలో కొనసాగుతున్న వారి వివరాలతో కూడిన జాబితాను సమర్పించాలని డీడబ్ల్యుఓను ఆదేశించారు. ప్రతి అంగన్వాడి సెంటర్ లోనూ తప్పనిసరిగా ముఖ గుర్తింపు హాజరు సంపూర్ణంగా అమలు జరగాలని, పోషణ్ అభియాన్ ను సమర్ధవంతంగా అమలు చేస్తూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, పంచాయతీరాజ్ అధికారి శంకర్, ఆర్.డబ్ల్యు.ఎస్ డీ.ఈ రాకేష్, సీడీపీఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

సిరిసిల్ల పట్టణంలో శ్రీ పోచమ్మ దేవాలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై, వారిని సన్మానించి అభినందించారు.



# మానేరు స్వచ్ఛంద సంస్థ మట్టి వినాయకుల పంపిణీ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

సిరిసిల్ల పట్టణంలో మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి వినాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.




# విద్యా అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం కట్టుబాటు చూపిస్తోంది
## : దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**దేవరకద్ర, ఆగస్టు 26:సమయజ్యోతి**

దేవరకద్రలోని శ్రీనివాస్ గార్డెన్స్ లో నిర్వహించిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్‌యం) మేళా ఘనంగా జరిగింది. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన నూతన బోధనోపకరణాలను ప్రదర్శించిన ఈ కార్యక్రమం విద్యా రంగాన్ని రూపాంతరం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ కృషిని ప్రతిబింబించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యా అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని పేర్కొన్నారు. మండల విద్యా అధికారి (ఎంఈఓ) బలరాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన అన్నారు. "ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం అందిస్తోంది. ప్రతి విద్యార్థికి గుణాత్మక విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం" అని ఎమ్మెల్యే అన్నారు. ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనోపకరణాలు విద్యార్థుల అభ్యాసంలో కీలక పాత్ర పోషిస్తాయని కూడా ఆయన పేర్కొన్నారు. టీఎల్‌యం మేళాలో అద్భుతమైన బోధనోపకరణాలను తయారు చేసిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే స్వయంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అకాడమిక్ అధికారి (ఎఏఎంవో) దుంకుడు శ్రీనివాస్, మండల ప్రణాళికాభివృద్ధి అధికారి



(ఎంవీడీఓ/ఎంపీడీఓ) శ్రీనివాస్ రావు, తహసీల్దార్ (ఎంఆర్ఓ) కృష్ణయ్య, మండల విద్యా అధికారి (ఎంఈఓ) బలరాం, మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కె. నాగేంద్రమ్మ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మొహమ్మద్ షబ్బీర్ అలీ....వినాయక మండపాలకు లడ్డూలు పంపిణీ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి కామారెడ్డి బ్యూరో**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ, వినాయక మండపాలకు షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా లడ్డులు పంపిణి చేసారు. వినాయకుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. వినాయక చవితి అనేది భక్తి సంస్కృతి, ఐక్యతను చాటిచెప్పే గొప్ప పండుగని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ కుటుంబాలతో కలిసి సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎంపీ సురేష్ శెట్కార్ పాల్గొన్నారు.



# జెడ్పీ పాఠశాలలో వినాయకుని వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఇన్చార్జి హెచ్‌ఎం శ్రీమతి ఆధ్వర్యంలో విద్యార్థులు గణేష్ చతుర్థి వేడుకలు నిర్వహించారు.



# పర్యావరణ పరిరక్షణకు బంక మట్టి గణపతి విగ్రహాలు వాడాలి.- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని టీటీడీసీ లో గణపతి ఉత్సవాల నేపథ్యంలో మంగళవారం రోజు పర్యావరణ పరిరక్షణ కోసం బంకమట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆధ్వర్యంలో కేంద్రం,కాలుష్య నియంత్రణ బోర్డు సమన్వయంతో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2000 విగ్రహాలు ఎస్ హెచ్ జి గ్రూపులకు,1000 విగ్రహాలు మెప్మా ఆర్.పి లకూ బంకమట్టి విగ్రహాలు పంపిణీ చేయడం జరిగిందని,పర్యావరణాన్ని రక్షించేందుకు,నదులలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల నిమజ్జనం వల్ల కలిగే హానిని నివారించేందుకు బంక మట్టి విగ్రహాలు దోహదపడుతాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు భాగస్వాములవుతున్న ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ, డి ఆర్ డి ఏ రవీందర్ , పీడీ, మెప్మా,డీపీఓస్,ఏపీఓస్,ఏపీఎంస్,బీసీ వెల్ఫేర్ అధికారి రాజలింగు,సంక్షేమ సిబ్బంది,కాలుష్య నియంత్రణ బోర్డు సమన్వయకర్తలు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




# పంట కోతకు గురైన భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 26 బజార్ హత్నూర్**


సిరికొండ మండలం లో అకాల వర్షాలకు వరదలకు కొట్టుక పోయిన(చిక్ మాన్) వాగు పరిసరాల కోతకు గురైన పంటలను చూసి నష్టం ఎన్ని ఎకరాలు అయ్యింది ఏ ఏ పంటలు పోయినాయి మరియు రైతు భూములను గుర్తించి సర్వే పూర్తి చెయ్యాలని స్వయంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్శి షా రైతుల తో ముక ముఖి గా అక్కడి రైతులు అశోక్,స్వామి, ఇబ్రాల్ అడిగి తెలుసుకున్నారు మరియు సిరికొండ లో పాక్స్ సబ్ సెంటర్ గోడౌన్ ను పరిశీలించి అక్కడ యూరియా కొరత ఉందని తెలిసి త్వరలో యూరియా అందుబాటులోకి తేవాలని ఎ డీ ఏ ఎ ఈ వ్యవసాయ అధికారులను ఆదేశించారు కలెక్టర్ వెంట మండల తహసీల్దార్, ఎంపీడీఓ అధికారులు రైతులు మరియు మండల కాంగ్రెస్ నాయకులు అధ్యక్షులు షేక్ ఇమామ్, మాజి జడ్పీటీసీ కుంరం చంద్రకళ రఘురామ్, కంచం లక్ష్మన్, మాజి సర్పంచ్ అనిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చోవాన్ ప్రకాష్, దుర్వ ఆనంద్ రావు, బొడ్డు దత్తు, రషీద్,యాదవ్ రావు, బత్తుల అశోక్ తోకల రాజు, భారీక్ రావు మరియు మండల ప్రజలు పాల్గొన్నారు.



# గణపతి సర్వశక్తులకు అధిపతి అందుకే ఆయనకు తొలిపూజ

**కాణిపాకం,ఆగస్ట్26(సమయజ్యోతి):**

గణపతి సర్వవిద్యాధి దేవతగా, వేదకాలం నుండి ఆరాధనలందుకుంటున్న దైవం, వేదాలలో స్తుతించబడి, గణాలకు అధిపతియై, శబ్దాలకు రాజుగా, ప్రణవ స్వరూపుడై శబ్దబ్రహ్మగా జ్ఞానానికి ప్రతీకగా నిలిచాడు. సృష్టి ఆదిలో దేవతా గణాల ప్రారంభం కంటే ముందే గణనాథునితో సృష్టి ప్రారంభించినట్లు వినాయక పురాణం తదితర పురాణాలు మనకి సూచిస్తు న్నాయి. సృష్టి ప్రారంభానికి ముందు ఒక ప్పుడు అమ్మవారు రాక్షసులతో యుద్ధం చేస్తున్నది. ఇంకా మనుషులే పుట్టక ముందు అన్నమాట. అమ్మవారు పరమేశ్వ రుణ్ణి తలచుకొన్నది. ఆయన అక్కడ ఉన్నారు. వారి చూపులు కలసినవి. ఆ చూపుల కలయికకి విఘ్నేశ్వరుడు పుట్టాడు. అంతటి పూర్వుడాయన. ఆయన పేరు మహాగణపతి. ఆ మహాగణపతి అవతారాలనే ఇప్పుడు మనం ప్రతి కల్పం లోనూ పూజిస్తున్నాం. సమస్త మంత్రాల లోను శక్తికి కారణాలైన బీజాక్షరాలన్నింటి లోకి ముందుగా ఉచ్చరించేదే 'ఓంకారం' అందు చేత ఈ గణపతిని ఓంకార స్వరూ పుడిగా వర్ణించారు. విఘ్ననిర్మూలనకై అవతరించి మంగళ స్వరూపుడై సకల మాన వాళికి ఆరాధ్యమూర్తియై నిలిచాడు. మహా శక్తి అయిన పార్వతీదేవికి 'ద్వార పాల కుడుగా' గణపతిని పెట్టినట్లు మన పురాణ గాధ, దీనిలో అంతరార్థం ఏమి టంటే? మూలాధారంలో కుండలినీశక్తి యోగనిద్రలో ఉంటుంది అని, ఈ కుండలిని శక్తియే మహాశక్తి .అ మూలా ధారంలో కుండలిని శక్తిని మేల్కొల పడానికి ప్రవేశించే ద్వారం వద్దనే గణపతి కావలిగా ఉన్నాడు. అంటే గణపతి బీజాక్షరం తో మూలాధారాన్ని చైతన్య వంతం చేస్తే శక్తిని మేల్కొల్పటం సాధ్య పడు తుంది. భక్తులకు సకల శుభాలను చేకూర్చే వినాయకుడు తాను భక్తుల పాలిట కల్పతరువు అని సూచించకనే సూచిస్తూ ఉంటాడు! ఆయన భంగిమలను కాస్త గమనిస్తే అవునని అనిపిస్తుంది. చాలా ప్రతిమలలో వినా యకుడు తన ఎడమ కాలుని ముడు చుకుని, కుడిపాదాన్ని కిందకి ఉంచి కనిపిస్తాడు. దీనినే యోగ శాస్త్రంలో లలితాసనం అంటారు. సాక్షాత్తూ జ్ఞానానికి ప్రతి బింబమైన లలితాదేవి కూడా ఈ ఆసనం లోనే కనిపిస్తుంది. భారతీయ ప్రతిమలలో ఇది కాస్త అరుదైనప్పటికీ, బౌద్ధానికి సంబం ధించిన ఎన్నో శిల్పాలు ఈ ఆస నాన్ని సూచిస్తుంటాయి. ఒక పక్క ప్రశాం తంగా ఉంటూనే అవసరమైనప్పుడు ఎలాంటి కార్యాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధం గా ఉండే తత్వానికి ఈ ఆసనాన్ని ప్రతీ కగా భావిస్తారు. కర్మయోగులకు ఈ రెండూ అవసరమే కదా! ఒక పక్క జీవితంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎదుర్కొం టూనే, మనసుని స్థిరంగా నిలుపుకోగలడమే మానవులకి నిజమైన సవాలు. తాను అలాంటి స్థితిలో ఉన్నానని గణేశుడు చెప్పకనే చెబుతున్నాడు. తనను కొలిచే భక్తుల విఘ్నాలను తొలగించి వారిని కూడా పరిపూర్ణమైన వ్యక్తులుగా



తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నాడు. అందుకనే భక్తులు ఎక్కువగా లలితాసనంలో ఉన్న వినాయకునికే పూజలు చేస్తుంటారు.

# భక్తిశ్రద్ధలకు ప్రతీక వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల పరమార్థమే వేరు

**యాదగిరిగుట్ట,ఆగస్ట్26(సమయజ్యోతి)**

ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థి రోజు మనం వినాయకచవితి పండుగని జరుపు కుంటాము. గణపతిని పూజించ కుండా ఎలాంటి శుభ కార్యమూ తలపెట్టం. ఎందుకంటే, ఆయన కృపా కటాక్షాలతో సకల కార్యాలు నిర్విఘ్నంగా నెరవేరుతాయని శాస్త్రవచనం. ఏ పండగ రోజు లేని భక్తి శ్రద్దలు వినయక చవితి రోజు ప్రదర్శిస్తారు. వినాయకుడికి కోపం రావద్దన్న స్పృహ చిన్నతనం నుంచే మన పెద్దలు అలవాటు చేశారు. అందుకే వినాయక చతుర్థి రోజు అందరూ ప్రాఃత కాలానే లేచి అభ్యంగన స్నానమాచరించి పట్టుబట్టలు లేదా శుభ్రమైన వస్త్రాలు ధరించి వినాయక పూజకు సిద్ధం అవుతారు. భాద్రపదమాసంలో వానలు పడుతూ, ఎక్కడికక్కడ చిత్తడిగా, బురదగా ఉంటుంది. గుంటల్లో నీళ్ళు నిలిచి సూక్ష్మ క్రిములు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయంలో వినాయకునికి ఔషధ గుణాలున్న పత్రితో పూజ చేయడంవల్ల ఇంట్లో వాతావరణం బాగుండి, సూక్ష్మ క్రిములను నశింప జేస్తుంది. గణపతి నవరాత్రి ఉత్సవాల పేరుతో తొమ్మిది రోజులు పూజ చేయడం ఆనవాయితీ. ఈ తొమ్మిది రోజులు యథావిధిగా వ్రతం చేసే ఆచారం ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో ఉంది. కొన్నిచోట్ల రానురాను మరుగున పడు తోంది. కొందరు పూజ ముగిసిన తర్వాత వినాయకుని విగ్రహాన్ని తొలగించినప్పటికీ పత్రిని మాత్రం కనీసం తొమ్మిది రోజులు ఇంట్లోనే ఉంచి తర్వాత నదిలో నిమజ్జనం చేస్తారు. అంటే, పదిరోజులపాటు మనం ఔషధ గుణాలున్న పత్రి నుండి వచ్చే గాలిని పీలుస్తాం. తొమ్మిది రోజుల తర్వాత సమీపంలోని నదిలోనో, చెరువులోనో నిమజ్జనం చేయడం వల్ల కూడా లాభమే చేకూ రుతుంది. పత్రిలోని ఔషధ గుణా లలో కొన్నయినా ఆ నీటిలో చేరతాయి. ఆ రకంగా అవి నీటిలోని క్రిములను నశింప జేస్తాయి. ఆ నీటిని తాగి నప్పుడు అనా రోగ్యాలు కలగవు. తొమ్మిది రోజులు జరిపే పూజ వల్ల ఆరోగ్యపరంగా సత్ఫలితం కలుగుతుందని నమ్మటం మూఢ నమ్మకం కాదు! శాస్త్రీయంగా ఇది నిజమే. వినాయక వ్రతం ఆచారం వెనుక ఉన్న ఆయుర్వేద పరమైన కారణం ఇది. వినా యకుని ఆరాధనలో ఆధ్యాత్మిక రహ స్యాలు ఎన్నో ఉన్నాయని చెప్పేందుకు ఓ గొప్ప ఉదాహరణ ఆయన అవతారాలు. ముద్గల పురాణం ప్రకారం వినాయకుడు ఎనిమిది అవతారాలను ధరించాడు. వక్రతుం డుడు; ఏకదంతుడు; మహోదరుడు; లంబోదరుడు;



గజాననుడు; . వికటుడు; విఘ్నరాజు; . ధూమ్ర పర్ణుడు. ఈ పూజా సామాగ్రినంతా సిద్ధం చేసుకొని, మండపాన్ని ఏర్పరచి మట్టి వినాయకుడి విగ్రహాన్ని ఆవాహన చేసి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తారు. స్వామికి ఇష్టమైన కుడుములు, అపూపములు, టెంకాయలు, పాలు, తేనె, అరటిపండ్లు, పాయసం, పానకం, వడపప్పు మొదలైన నైవేద్యాలు సమర్పించి, వ్రతకథను చదువుకొని, కథాక్షతలని శిరస్సున ధరించి, బ్రాహ్మణులను సత్కరించి, ఆనందంతో అందరు కలసి ప్రసాదాలని స్వీకరించి, గణేశ భజనలతో, కీర్తనలతో, పురాణ శ్రవణంతో ఆయన మీదే మనసు లగ్నం చేసి, ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పండగను జరుపు కుంటాము. వినాయక చవితి సందర్భంగా ఈ పండుగ ప్రాధా న్యతను, వినాయకుని విశిష్టతను ఏటా ఆచరిస్తుంటాం.

# ప్రకృతి పరిరక్షణ మన సంస్కృతి (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల,ఆగస్ట్26సమయజ్యోతి):**

బారతీయ ఆధ్యాత్మిక విధానం మొత్తం ప్రకృతి చుట్టూ అల్లుకుని ఉన్నవే. ప్రకృతి ఆరాధన అన్నది కేవలం భారతీయ సంస్కృతిలోనే చూస్తాం. మన పండగలు పబ్బాలు కూడా వీటిచుట్టే పరిభ్రమిస్తాయి. పంచభూతాలైన భూమి,నీరు,గాలి, అగ్ని,ఆకాశం చుట్టూ తిరుగుతూ వాటిని పూజించే దిశగా సాగుతాయి. మన జీవన విధానానికి అవసరమైన ప్రతి ఒక్కటీ ప్రకృతి ఒడి నుంచి లభించేదే. అందుకే ప్రకృతిని దైవంలా భావించి పూజిండం చేస్తాం. వాటిని కాపాడుకునే క్రమంలో పూజిస్తాం. మన ప్రతి పండగా వీటికి మూలంగా ఉంటోంది. వినాయక చవితితేనే తీసుకుంటే ప్రకృతిని పూజించేదిగా చూడాలి. పుట్టినప్పటి నుంచి మరణించేవరకూ షోడశ సంస్కరణల ద్వారా మనకు రుజువర్తనను అలవడేలా చేసింది. మన భారతదేశానికి ఉన్న గొప్ప ఆధ్యాత్మిక సంపదే మనలను వసుధైక కుటుంబ దిశగా నడిపించింది. మన ఐతిహ్యంలో మాత్రమే ఈ విధానం కనిపిస్తుంది. ఇలా నిత్యజీవితంలో మనం ఆచరించే మంచి అంతా ఆధ్యాత్మికత కిందకే వస్తుంది. చిన్నప్పటి నుంచే పిల్లలకు రామాయణ, మహాభారత, భాగవతాల్లోని ఘట్టాలను వినిపించడం ద్వారా.. పెద్దల నుంచి నేర్చుకున్న సంస్కారాన్ని మన పిల్లలకు నేర్పడం ద్వారా మనకున్న గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగిస్తున్నాం. భవిష్యత్ తరాలు కూడా మన ఆధ్యాత్మిక సంపద విలువ తెలుసుకుని, ఆచరణలో పెట్టి ఆ వారసత్వాన్ని కొనసాగించాలన్న లక్ష్యంతో కార్యక్రమాలు సాగిస్తున్నాం. మనిషి తాను బతుకుతూ ఇతరులను బతికేలా చేస్తూ ముందుకు సాగాలన్న ఓ మంచి ఆచారాన్ని మన పెద్దలు మనకు నేర్పారు. భక్తి, పూజలు,పునస్కరాలు అన్నీ ఇందులో ఇమిడి ఉన్నవే. ఆధ్యాత్మికత అంటే అది కేవలం భక్తి అనో, మతానికి సంబంధించిన అంశమో కాదని గుర్తించాలి. ఎవరైనా దీనిని ఆచరించడం అంటే మంచిని స్వీకరించిడం అని గుర్తించాలి. మానవ జీవన విధానాన్ని ఒక ఉత్తమమైన మార్గంలో నడిపే మార్గమే మన ఆధ్యాత్మికత అని గుర్తించాలి. పెద్దలు ఏదో చెప్పారని చేసే పూజలు మనకు అర్థమయ్యాక తత్వం బోధపడుతుంది. ఆధ్యాత్మికత అంటే ముక్కు మూసుకుని జపం చేయడం కాదు. మనం మంచి అలవాట్లకు దగ్గర కావడం అన్నది గుర్తించాలి. మనసు నిండా కోరికలతో పూజలు, జపాలు, తపాలు, యజ్ఞాలు, యాగాలు చేయడం కూడా మంచిని కాపాడడం ఎంతమాత్రమూ కాదు. ద్దలను గౌరవించడం, తోటివారికి చేతనైనంత సాయం చేయడం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం, ఆకలిగొన్నవారికి అన్నం పెట్టడం, మనకన్నా బలహీనులను హింసించకుండా ఉండడం.. ఇదంతా ఓమంచి ఆచారంగా చూడాలి. ప్రపంచంలో చాలా దేశాలు ఇప్పుడు తామెంతగా అభివృద్ధి చెందినా భారతీ సాంస్కృతిక జీవనం వైపు మొగ్గుచూపుతున్నారు.భారతీయ జీవన విధానానికి, మన సంస్కృతికి చేతులెత్తి మొక్కుతున్నారు. మన ఆధ్యాత్మిక జీవనవిధానం గురించి తెలుసుకున్న ఎందరో పాశ్చాత్యులు భారతదేశానికి వచ్చి ఇక్కడి సంస్కృతీసంప్రదాయాల గురించి తెలుసు కుంటున్నారు. పరిశోధనలు చేస్తున్నారు. దీనికి కారణం మనకున్న గొప్ప ఆధ్యాత్మిక సంపద మరే మతానికి లేదా దేశానికి లేకపోవడమే అని గుర్తించాలి. వేదాలు, అష్టాదశ పురాణాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురణాలు.. ఇలా మన ఆధ్యాత్మిక సంపద ఎంతో ఘనమైనదని గుర్తించారు. సృష్టి అంతా నిండి ఉన్న చైతన్యం ఒక్కటేనని.. ఆ చైతన్యమే పరమాత్మ అని మన సంస్కృతి చెబుతుంది. అందుకే సృష్టిలో ప్రతిదీ మనకు పూజనీయమే. మనం పుట్టినప్పటి నుంచి చనిపోయేవరకూ సౌకర్యవంతంగా, సుఖంగా జీవించ డానికి అవసరమైన వనరులను ఎన్నింటినో ఈ ప్రకృతి అందిస్తుంది. అందుకే మనం ప్రకృతిని తల్లిగా భావించి పూజిస్తాం. భూమిని దేవతగా గౌరవిస్తాం. ప్రాణాధారమైన నీటిని, గాలిని.. ఇలా పంచభూతాలనూ దైవాలుగా భావించి కొలుస్తాం.

# వినాయక మండపంవద్ద విషాదం

## లైటింగ్ డెకరేషన్‌లో షాక్‌తో యువకుడు మృతి

**అనంతపురం,ఆగస్ట్26(సమయజ్యోతి):**

చవితికి ముందే విషాదం చెలరేగింది. వినాయక మండపానికి డెకరేషన్ చేస్తూ కరెంట్ షాక్ తగిలి యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన మండలం పరిధిలోని కోమటికుంట్లలో సోమవారం రత్రి జరిగింది. సుమారు రాత్రి 10:30 గంటల సమయంలో, మండల పరిధిలోని కోమటికుంట్ల గ్రామం రామాలయం వద్ద వినాయక మండపానికి పసుపులేటి రాజేష్ (18) డెకరేషన్ లైట్స్ అమర్చుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి కింద పడిపోయాడు. వెంటనే అతడిని అక్కడున్న వారు చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు పరిశీలించి అతను మృతిచెందినట్లు- నిర్ధారించారు. ప్రస్తుతం యువకుడి మృతదేహాన్ని తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పసుపులేటి.సాయినాథ్, సుజాతల కుమారుడు పసుపులేటి.రాజేష్. ఇతడు తాడిపత్రి ప్రైవేట్ కాలేజీ లో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. రాజేష్‌కు ఒక అన్న, ఒక చెల్లెలు ఉన్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తిరుమలలో కూలిన భారీ చెట్టు

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుకు ప్రమాదం

**తిరుమల,ఆగస్ట్26(సమయజ్యోతి):**

తిరుమలలో పెద్ద ప్రమాదం తప్పింది. మంగళవారం మధ్యాహ్నం తిరుమల ఎంబీసీ సమీపంలో పెద్ద చెట్టు ఒక్కసారిగా నేలకూలింది. ఈ ప్రమాదంలో టీటీడీ ప్రైవేట్ భద్రతా సిబ్బంది చంద్రశేఖర్ రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. గార్డును చికిత్స కోసం వెంటనే అశ్విని ఆస్పత్రికి తరలించారు.ఘటన జరిగినప్పుడు చెట్టుకు సమీపంలో భక్తులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రాణనష్టం జరగలేదు. చెట్టు- పడిన సందర్భంలో భారీ శబ్దం రావడంతో భక్తులు, సిబ్బంది ఒక్కసారిగా గందరగోళానికి గురయ్యారు. సంఘటన సమాచారం అందుకున్న వెంటనే విజిలెన్స్ అధికారులు, పోలీసులు అక్కడికి చేరుకుని ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. కూలిపోయిన చెట్టు భాగాలను తొలగింపు పనులను చేపట్టారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

## అధికారులను అప్రమత్తం చేసిన హోంమంత్రి

**విశాఖపట్నం,ఆగస్ట్26(సమయజ్యోతి):**

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. భారీ వర్షాలంటే వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తరాంధ్రలో పలు చోట్ల ఇప్పటికే వర్షాలు కురుస్తుండటంతో హోం మంత్రి అనిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో దిశా నిర్దేశం చేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. ప్రమాదకర హోర్డింగ్‌లు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలపై మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడం కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున సముద్రంలో వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు సూచించారు. ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకైనా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. భారీ వర్షాల దృష్ట్యా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.



# జగన్ అక్రమాస్తుల కేసులో వాన్‌పిక్‌కు చుక్కెదురు

## ఛార్జిషీటులో పేరును తొలగించాలన్న పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్,ఆగస్ట్26(సమయజ్యోతి):**



జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ ఛార్జ్‌షీట్ నుంచి తమ సంస్థ పేరును తొలగించాలంటూ వాన్‌పిక్ దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. గతంలో వాన్‌పిక్ పేరును సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. ప్రస్తుతం ఈ కేసు నాంపల్లి సీబీఐ కోర్టులో విచారణలో ఉంది. అయితే, 2022 జులైలో వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. తమ వాదనలను పరిగణనలోకి తీసుకోకుండా వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను అనుమతించారని వాదించింది. సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం మరోసారి పిటిషన్‌ను విచారించాలని హైకోర్టును ఆదేశించింది. ఈ నేపథ్యంలో మరోసారి వాన్‌పిక్ ప్రాజెక్టుపై వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. పిటిషన్‌ను కొట్టివేసింది.

# సిఎం రేవంత్ రెడ్డిది బజారు భాష

## -ప్రజలను మభ్య పెట్టేదకు ఎత్తులు-ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని గుర్తించాలి

## -మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు మధుసూధనాచారి, జోగు

హైదరాబాద్,ఆగస్ట్26(సమయజ్యోతి):

సీఎం రేవంత్ రెడ్డి బజారు భాషను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి అన్నారు. మంగళ వారం తెలంగాణభవన్ లో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. ఫామ్ హౌజ్‌లో మానవ మృగాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం తీవ్రమైన విషయమన్నారు. కేసీఆర్‌కు, తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని మధుసూదనాచారి డిమాండ్ చేశారు. అహింస పద్ధతుల్లో తెలంగాణ తెచ్చిన మరో గాంధీ కేసీఆర్ అని అన్నారు. మృగత్వానికి ప్రతిరూపాలు కాంగ్రెస్ పాలకులే అని చెప్పారు. ఎమర్జెన్సీ పెట్టి ప్రజలతో హాహాకారాలు చేయించిన ఇందిరాగాంధీ మృగత్వానికి ప్రతీక అన్నారు. నాడు ఢిల్లీలో టర్క్ మెన్ గేట్ దగ్గర వెలాది పేదల ఇండ్లు కూల్చిన మృగత్వం కాంగ్రెస్ పార్టీ సొంతమని విమర్శించారు. 1969 ఉద్యమంలో వందలాది మందిని పొట్టన పెట్టు-కున్న మృగత్వం కాంగ్రెస్ పార్టీదేనని, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మృగత్వం ఆనవాళ్లను వంట పట్టించుకున్నారని మధుసూదనాచారి విమర్శించారు. హామీలను నెరవేర్చడం చేతగాకనే సీఎం రేవంత్ రెడ్డి పిచ్చి భాష మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణను సువర్ణ తెలంగాణగా మార్చిన కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. తెలంగాణలో ప్రధాన సమస్యలన్నింటిని కేసీఆర్ పరిష్కరించారని అన్నారు. సీఎం రేవంత్ కు అధికారం తో ఒళ్ళు కొవ్వెక్కిందని మధుసూదనా చారి ఆగ్రహం వ్యక్తంచేశారు. అందుకే బలుపు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. సీఎం మాటలకు విశ్వసనీయత లేదని అన్నారు.

**అది నోరా.. మోరా..?**

అని మండిపడ్డారు. యూరియా ఇవ్వని అసమర్థుడు రేవంత్ రెడ్డి అని చెప్పారు. గతంలో ఏ కాంగ్రెస్ సీఎం ఇంత నీచమైన భాష మాట్లాడలేదన్నారు. రేవంత్ రెడ్డి ఓయూను స్టాన్‌ఫర్డ్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ-లు చేస్తాననడం హాస్యాస్పదమన్నారు. ప్రజలను క్షోభ పెడుతూ రేవంత్ మాయమాటలు చెబుతున్నారని మధుసూదనాచారి మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వంద సీట్లు-గెలుస్తామంటున్నాడని, ముందుగా పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిపించుకోవాలి సవాల్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోతే సీఎం రేవంత్ రెడ్డికి రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు. ప్రగతి భవన్ కంచెలు తీశామని చెబుతూ ఓయూలో కంచెలు ఎందుకు ఏర్పాటు చేశావని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సీఎం పోస్టుకు గౌరవం పెంచేలా మాట్లాడాలని, పిచ్చి వాగుడు వాగితే ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవర్తన ఏమాత్రం బాగలేదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు. రేవంత్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా కాళేశ్వరం పాట పాడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థుల దగ్గరకు వెళ్లి కూడా కేసీఆర్ గురించి మాట్లాడుతున్నారని, నిత్యం కేసీఆర్‌ను తలుచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ప్రవర్తన వల్ల రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటు-ందని జోగు రామన్న మండి పడ్డారు. కేసీఆర్ హయాంలో కట్టిన భవనాలకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నారని, ఆయన కొత్తగా చేసిన అభివృద్ధి ఏమీ ఏమీ లేదని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా విఫల మయ్యారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

# ఫోక్సో కేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

## హత్యాచార నిందితుడికి 51 ఏళ్ల జైలుశిక్ష

నల్గొండ,ఆగస్ట్26(సమయజ్యోతి):

బాలికపై అత్యాచారం కేసులో నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి 51 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజారమణి తీర్పు వెలువరించారు. బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై 2021లో తిప్పర్తి పీఎస్‌లో మహ్మద్ ఖయ్యూమ్ అనే వ్యక్తిపై పోక్సో కేసు నమోదైంది. 2022 నుంచి జిల్లా కోర్టులో వాదనలు కొనసాగగా.. తాజాగా తీర్పు వెల్లడైంది. అంతేకాదు.. 85 వేలు జరిమానా విధిస్తూ బాధితురాలికి 7 లక్షల పరిహారం అందించాలని నల్గొండ జిల్లా కోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు ఖయ్యూంకి ఈ కఠిన కారాగార శిక్షను కోర్టు విధించింది. తిప్పర్తి గ్రామం, మండలానికి చెందిన నిందితుడు ఖయ్యూంను ఎస్సీ ఎస్టీ కోర్ట్ జడ్జి రోజా రమణి దోషిగా తేల్చారు.నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో బలమైన సాక్ష్యాధారాలను తిప్పర్తి ఎస్ఐ శంకర్ దాఖలు చేశారు. జడ్జి రోజా రమణి ఈ తరహా తీర్పును వెలువరించడం ఈ నెలలో ఇది రెండోసారి. బాలికను అత్యాచారం చంపేసిన వ్యక్తికి నల్గొండ పోక్సో కోర్టు ఉరి శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2013లో ఈ ఘటన జరిగింది. నల్గొండ హైదర్ఖాన్ గూడలోని ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న 11 ఏండ్ల బాలికపై మాన్యం చెల్కకు చెందిన మహ్మద్ ముక్రం అత్యాచారం చేశాడు. రేప్ చేసిన విషయం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో బాలిక మెడకు చున్నీ బిగించి హత్య చేశాడు. తర్వాత డెడ్ బాడీని డ్రైనేజీలో పడేశాడు. ఈ ఘటన 2013, ఏప్రిల్ 28న జరిగింది. బాలిక కనిపించకపోవడంతో పేరెంట్స్ నల్గొండ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశాక విచారించిన పోలీసులు.. 2015లో చార్జిషీట్ దాఖలు చేశారు.పదేండ్ల పాటు- సుదీర్ఘ వాదనలు, వాయిదాలు కొనసాగాయి. నిందితుడు ముక్రంను పోక్సో కోర్టు దోషిగా తేల్చింది. దీంతో నిందితుడు ముక్రంకు ఉరిశిక్ష విధిస్తూ పోక్సో కోర్టు ఇన్ ఛార్జి జడ్జి జస్టిస్ రోజా రమణి తీర్పు వెలువరించారు. దీంతో పాటు- రూ.1.10 లక్షల జరిమానా విధించారు. బాలిక ఫ్యామిలీకి రూ.10 లక్షలు పరిహారం అందించాలని తీర్పులో పేర్కొన్నారు.

# ఓట్ చోరీపై ఎందుకు చర్చించలేదు

## -ఆధారాలు చూపినా ఎందుకు తిరస్కరించారు-కార్పోరేటర్ లాగా మాట్లాడుతున్న బండి సంజయ్

## -మండిపడ్డ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్26(సమయజ్యోతి):

ఓ కార్పొరేటర్ లా బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఓటు- చోరిపై పార్లమెంట్ లో చర్చకు పట్టుబట్టామని అన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై చామల కౌంటర్ ఇచ్చారు. ఓటు- చోరీ జరగకపోతే చర్చ ఎందుకు జరపలేదని ప్రశ్నించారు. బిహార్ లో 65 లక్షల ఓట్లు- తొలగించారని చెప్పారు. చర్చ జరిగితే ఎవరు దొంగ అనేది తెలుస్తుందని చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఓటు చోరీ గురించి టీ-పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడితే దానికి సంబంధం లేకుండా బండి సంజయ్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ ఓటు- చోరీ మీద క్లియర్‌గా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. బెంగళూరులో దొంగ ఓట్ల గురించి కూడా చెప్పామని పేర్కొన్నారు. దీనిపైన పార్లమెంట్లో చర్చ చేయాలని పట్టుపట్టామని చెప్పుకొచ్చారు. నిజంగా ఓటు చోరీ జరగకపోతే చర్చ జరపాలి కదా.. ఎందుకు జరపలేదని ఆయన ప్రశ్నించారు. మీరు కూడా హౌస్‌లోనే ఉన్నారు కదా అంటూ బండి సంజయ్‌ని నిలదీశారు. ఒకవైపు చర్చ కోసం తాము పట్టుబడుతుంటే.. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ ద్వారా బిహార్లో 65 లక్షల ఓట్లు- తొలగించారని చామల ఆగ్రహం వ్యక్తం చేశారు. బిహార్ రాష్ట్రంలో ఎలాంటి ప్రజా లెక్కలు నిర్వహించకుండా.. మైనారిటీ-, క్రిస్టియన్ల ఓట్లని తొలగించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. బీజేపీకి ఆ ఓట్లు- పడవనే వాటిని తీసేశారని ధ్వజమెత్తారు. చర్చ చేస్తే దొంగలేవరో బయట పడుతుందని.. కనీసం చర్చ కూడా చేయకుండా ఇలాంటి మాటలు మాట్లాడుతారని మండిపడ్డారు. ఎలక్షన్ కమిషన్ ప్రెస్‌మీట్ పెట్టి కేవలం రాజకీయం మాట్లాడిందని ఆరోపించారు. జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఈసీ సమా ధానం ఎందుకు చెప్పలేదని ప్రశ్నిం చారు. ఓటు- చోరీ గురించి చర్చ పెట్టకుండా కరీంనగర్ గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేవలం కాంగ్రెస్‌ని ఓడించాలని ఉద్దేశంతోనే న్యూట్రల్ బాడీని కేంద్రం ఆపరేట్ చేస్తోందని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తొలగించిన 65 లక్షల ఓటర్ల లిస్టుని వెబ్సైట్లో పెట్టాలని చామల డిమాండ్ చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల పూజ

## సమాచారశాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక

హైదరాబాద్,ఆగస్ట్26(సమయజ్యోతి):

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్.ప్రియాంక సూచించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో సుమారు 150 మట్టి వినాయక విగ్రహాలను జర్నలిస్టు సోదరులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి నష్టం జరగకుండా మట్టి వినాయకులనే పూజించాలని, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటూ ప్రజలకు వినాయక చవిత హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డిఎస్ జగన్, జాయింట్ ్గ÷ల్గ÷రెక్టర్ కె. వెంకటరమణ, సమాచారశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాలకు పెట్టింది పేరు

## కుభీర్‌లో ఏటా విగ్రహాల తయారీతో ఉపాధి

నిర్మల్,ఆగస్ట్26(సమయజ్యోతి):

నిర్మల్ జిల్లాలోని మండల కేంద్రం కుభీర్ వినాయక విగ్రహాల తయారీకి కేంద్ర బిందువుగా నిలుస్తోంది. కుభీర్‌కు చెందిన పర్వత్వార్ సాయిశ్యామ్ తన 13వ ఏట నుంచి విగ్రహాలను తయారు చేస్తున్నారు. సుమారు 20 ఏళ్ల కిందట అతను మట్టితో చిన్నచిన్న ప్రతిమలను తయారు చేసి విక్రయించేవారు. ఆ తర్వాత ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో ప్రారంభించారు. కుభీర్‌లోని శివసాయి ఆలయ సమీపంలో అతను ఖాళీ స్థలాలను కొనుగోలు చేసి, రేకుల షెడ్లు ఏర్పాటు- చేసుకున్నారు. ఇక్కడే విశ్వబ్రహ్మ కళాధామం ఏర్పాటు- చేశారు. వినాయక విగ్రహాలే కాకుండా కర్రతో చేసిన అనేక రకాల విగ్రహాలు, జాతీయ నాయకుల ప్రతిమలతోపాటు- బండ రాళ్లపై చెక్కిన శిల్పకళ శ్యామ్‌కు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. మహారాష్ట్ర తోపాటు- ఇక్కడి వివిధ ఆల యాలకు బండరాళ్లపై చెక్కిన విగ్ర హాలను అందించారు. ప్రతి ఏటా వివిధ రకాల ఆకృతులు విభిన్నమైన అంశా లతో కూడిన వినాయక విగ్రహాలను తయారు చేసి కుభీర్ అంటేనే వినాయక విగ్ర హాలకు పెట్టింది పేరుగా గుర్తింపు తీసుకొచ్చారు. రాజస్థాన్ నుంచి ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఆంధ్ర నుంచి కొబ్బరి పీచును తెప్పించుకొని ఈ విగ్రహాలకు వినియోగి స్తుంటారు. పెద్ద పరిశ్రమగా తయారైన ఈ కేంద్రంలో ఏడాది పొడవునా పది నుంచి 20 మందికి ఉపాధి దొరుకుతుంది. ప్రత్యేకంగా హైదరాబాద్, విజయవాడ, మహారాష్ట్రలోని నాందేడ్ పట్టణాల నుంచి రంగురంగుల వస్త్రాలు, పట్టు-పంచలు, కండువాలు, మెరుపును తెప్పించి విగ్రహాలకు అలంకరిస్తారు. నిర్మల్ జిల్లాలో విగ్రహాల తయారీ కేంద్రాలు స్వల్పంగా ఉన్నప్పటికీ అందులో నాలుగైదు రకాల విగ్రహాలు మాత్రమే అచ్చులతో తయారు చేస్తారు. కానీ కళాకారుడు సాయి శ్యామ్ తయారు చేస్తున్న విగ్రహాలు వివిధ రకాలుగా అందర్నీ ఆకర్షించే విధంగా ఉంటున్నాయి. అందుకే ఆరు నెలల ముందుగానే ఆర్డర్లు ఇస్తారు. మూడు అడుగుల నుంచి సుమారు 15 అడుగుల వరకు విగ్రహాలు వందల సంఖ్యలో తయారు చేస్తారు. ఈయన చేసిన విగ్రహాలకు డిమాండ్ ఎక్కువగా ఉంటోంది. విగ్రహాల తయారీలో పెరుగాంచిన సాయి శ్యామ్‌ను రాష్ట్ర స్థాయిలో ట్రూ ఇండియన్ అవార్డు, గోల్కొండ హ్యాండీక్రాఫ్ట్ తెలంగాణ అవార్డు, ఉత్తమ శిల్ప కళాకారుడిగా జిల్లాస్థాయిలో కలెక్టర్ చేతుల మీదుగా పలుమార్లు అవార్డులు అందుకున్నారు. రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ హైదరాబాద్ కమిషనర్ శైలజా రామయ్యర్ కుభీర్‌లోని కళాధామాన్ని సందర్శించి కళాకారుడు సాయి శ్యామ్‌ను అభినందించారు. తమ సంస్థపరంగా కర్ర, బండ రాళ్లతో చేసిన ప్రతిమలను విక్రయించుకునేందుకు ఎగ్జిబిషన్ స్టాల్‌ను ఏర్పాటు- చేసుకునేందుకు సహకరిస్తామని పేర్కొ న్నారు. గత 20 ఏళ్లుగా తన కళకు పదునుపెట్టి విభిన్న ఆకృతులలో వినాయక విగ్రహాలు తయారుచేస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన సాయి శ్యామ్‌ను అందరూ అభినందిస్తున్నారు.

# 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

## కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం

హైదరాబాద్,ఆగస్ట్26(సమయజ్యోతి):

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అంతకు ముందు రోజు అంటే 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే బిసి రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై మరోమారు చర్చించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశాల్లోనే సభ్యులందరికీ కమిషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం అందించనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు 5 రోజుల పాటు- నిర్వహించే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. అయితే దీనిపై అధికార ప్రకటన వెలువడాల్సి ఉంది.

# మేకల దొంగల ఆటకట్టు

## -రెండు గ్రూపుల వారి అరెస్ట్

## -భారీగా నగదు, కార్లు స్వాధీనం

నల్లగొండ,ఆగస్ట్26(సమయజ్యోతి):

ఆవులే కాదు.. మేకలు, గొర్రెల దొంగలు కూడా బయలుదేరారు. రాత్రుల్లో కార్లలో రావడం.. సైలెంట్ గా ఎత్తుకెళ్లడం. మంగళవారం నల్గొండ జిల్లాలో నాలుగు జిల్లలకు చెందిన దొంగల ముఠాను జిల్లా పోలీసులు పట్టుకున్నారు. మేకల దొంగలను అరెస్టు చేసిన తర్వాత వాళ్ల ప్లాన్ లు.. వాళ్ల దగ్గర ఉన్న డబ్బు, వాహనాలు చూసి షాకయ్యారు పోలీసులు. పట్టుబడిన వారిలో నాలుగు గ్యాంగ్ లలో మొత్తం 16 మంది సభ్యులు ఉన్నారు. వీళ్లంతా 26 నేరాలలో 200 లకు పైగా మేకలను దొంగిలించినట్లు పోలీసులు చెబుతున్నారు. వీరి వద్ద 2 లక్షల 46 వేల రూపాయల నగదు, 2 లక్షల 75 వేల రూపాయల విలువైన 22 గొర్రెలు, రూ.47 లక్షల విలువై 8 కార్లు స్వాధీనం చేసుకున్నారు. గతంలో 30కి పైగా నేరాలలో జైలు జీవితం గడిపినా నిందితుల ప్రవర్తన మారలేదని పోలీసులు అంటున్నారు. శాలిగౌరారం బైరవోనిబండ రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానం వచ్చి వీరిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. దొంగిలించిన మేకలను సంతలలో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలకు పాల్పడుతున్నారు. వీరు నాలుగు గ్యాంగ్ లుగా ఏర్పడి దొంగతనాలు చేస్తున్నారు. సంపంగి వెంకటేష్, వెంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సంపంగి శారద, వరికుప్పల రవి అలియాస్ చింటూ, గండికోట శివ కుమార్ , అమ్ములూరి విజయ్ , వరికుప్పల రాజు , లింగాల అశోక్ , ఉండం కళ్యాణి , కొటేశ్ అలియాస్ లడ్డు , కనుకుల బేబీ అనే ఎనిమిది మంది రెండు గ్యాంగులుగా ఏర్పడి మునుగోడు, గుర్రంపూడు, నిడ్మనూర్, డిండి, కేతేపల్లి, వాడపల్లి, మర్రిగూడ, చింతపల్లి, మల్లెపల్లి, యాచారం, బాలానగర్, సిద్దాపూర్, కడ్తాల్, కొత్తూర్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇంకో గ్యాంగ్ లో వినోద్, ప్రసాద్, సహదేవ్, కలసి ఒక గ్యాంగ్ గా ఏర్పడి చిట్యాల, భవనగిరి అన్ని మండలాలలో 26 దొంగతనాలలో దాదాపు 200 మేకలను దొంగతనం చేశారని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.

# బిజెపి సంస్థాగత కార్యదర్శికి ఫుట్‌బాల్ ఇచ్చి నిరసన

## నన్ను ఫుట్ బాల్ ఆడుకుంటున్నారన్న ఎంపి కొండా

హైదరాబాద్,ఆగస్ట్26(సమయజ్యోతి):

తెలంగాణలో భాజపా వ్యవహారంపై ఆ పార్టీ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. తనను ఫుట్‌బాల్‌లా ఆడుకుంటున్నారని నిరసన తెలిపారు. ఇందుకు అనుగుణంగా భాజపా రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీకి కానుకగా ఫుట్‌బాల్ ఇచ్చి నిరసన తెలిపారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పార్టీ వ్యవహారంపై విశ్వేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో తనను ఫుట్‌బాల్ ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రశేఖర్ తివారీని కలిస్తే.. రామచందర్ రావును కలవమంటున్నారు. రామచందర్‌రావును కలిస్తే.. అభయ్ పాటిల్‌ను కలవమంటున్నారు. ఒకరిని కలిస్తే మరొకరి పేరు చెబుతున్నారని మండిపడ్డారు. జిల్లా అధ్యక్షుల తీరు, పార్టీ కార్యక్రమాల్లో సమన్వయ లోపంపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.



# లేడీ పోలీస్ ఆఫీసర్‌కి ఫుల్ ఫ్యాన్ ఫాలోయింగ్

జైపూర్ క్రీడాకారులు క్రీడా పోటీలలో నిరంతరం బంగారు పతకాలు సాధిస్తున్నారు. జైపూర్‌కు చెందిన కచ్నార్ చౌదరి రీసెంట్‌గా చెన్నైలో జరుగుతున్న సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో 15.75 మీటర్ల దూరంతో షాట్‌పుట్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది.అంతకుముందు ఆమె రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో 14.98 మీటర్లతో స్వర్ణం గెలుచుకుంది. సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె ఆట మరింత మెరుగుపడింది. అయితే, ఆమె ఇంకా తన అత్యుత్తమ ప్రతిభను సాధించలేకపోయింది.ఇది ఆమెను ఒలింపిక్స్ రేసులో ఉంచుతుంది. కాచ్నార్ కాకుండా రాజస్థాన్‌కు చెందిన నలుగురు క్రీడాకారులు సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో టాప్-10లో చోటు దక్కించుకున్నారు.అమెరికాలో జరిగిన ప్రపంచ పోలీస్ క్రీడలలో, కచ్నార్ చౌదరి షాట్‌పుట్‌లో 14.98 మీటర్లతో స్వర్ణం , డిస్కస్ త్రోలో రజత పతకాన్ని గెలుచుకున్నారు. రాష్ట్ర అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో కచ్నార్ 18.41 మీటర్ల జాతీయ రికార్డు కంటే కేవలం 3.5 మీటర్ల వెనుకబడి బంగారు పతకాన్ని కూడా గెలుచుకుంది. కచ్నార్ వరుసగా రెండుసార్లు ప్రపంచ పోలీస్ క్రీడలలో పతకాలు సాధించింది. ప్రపంచ పోలీస్ క్రీడల్లో 70 దేశాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. దీనితో పాటు అమెరికాలోని అలబామాలోని బర్మింగ్‌హామ్‌లో జరిగిన ప్రపంచ పోలీస్ , ఫైర్ గేమ్స్‌లో కచ్నార్ చౌదరి బంగారు పతకం గెలుచుకున్నారు.కచ్నార్ చౌదరి తన షాట్‌పుట్ ఆటను 9 సంవత్సరాల క్రితం ప్రారంభించారు, అప్పటి నుండి ఆమె అనేక పోటీలలో బంగారు , వెండి పతకాలను గెలుచుకుంది. కచ్నార్ చౌదరి తండ్రి పరేష్ చౌదరి కూడా షాట్‌పుట్ , డిస్కస్ త్రోయర్. చెన్నైలో జరిగిన సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల షాట్‌పుట్ ఈవెంట్‌లో సీనియర్ విభాగంలో కచ్నార్ చౌదరికి ఇది మొదటి బంగారు పతకం.ఈ పోటీలో ఆమె తన రెండవ ప్రయత్నంలో 15.41 మీటర్లు నాల్గవ ప్రయత్నంలో 15.75 మీటర్ల దూరం ప్రయాణించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఆమె ముంబైలోని రిలయన్స్ స్పోర్ట్స్ ఫౌండేషన్‌లో ప్రాక్టీస్ చేస్తోంది.కచ్నార్ చౌదరికి 19 సంవత్సరాల వయసులో రైల్వేస్‌లో ఉద్యోగం వచ్చింది. దీని తర్వాత ఆమె రాజస్థాన్ పోలీస్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె రాజస్థాన్ పోలీస్‌లో సబ్-ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నారు. భారతదేశంలో వివిధ దేశాలలో జరిగిన పోలీస్ గేమ్స్ వంటి అనేక పోటీలలో ఆమె అనేక పతకాలు గెలుచుకుంది. కచ్నార్ చౌదరి ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌లో కూడా బంగారు పతకం గెలుచుకున్నారు. వివిధ పోటీలలో నిరంతరం పతకాలు సాధించడం ద్వారా, కచ్నార్ రాజస్థాన్ పోలీస్ పేరును ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిస్తోంది. ఆమెను అనేకసార్లు సత్కరించారు. క్రీడలతో పాటు, కచ్నార్ చౌదరి చదువులో కూడా టాపర్‌గా నిలిచింది. ఆమె 12వ తరగతిలో 90% మార్కులు సాధించి బిఎ, ఎంఎ (ఇంగ్లీష్)లో ఫస్ట్ డివిజన్ సాధించింది. ప్రస్తుతం కచ్నార్ ఎల్‌ఎల్‌బి చదువుతోంది. క్రీడలను చదువుతో సమతుల్యం చేసుకోవడం చాలా కష్టమని కచ్నార్ చౌదరి అంటున్నారు. క్రీడలు , చదువు రెండింటిలోనూ విజయం సాధించాలంటే నిరంతరం కష్టపడి పనిచేయాలి. 1999 మే 17న చురు జిల్లాలోని సుజన్‌గఢ్ పట్టణంలో జన్మించారు. కచ్నార్ చౌదరి తల్లి అనితా సింగ్ తండ్రి పరేష్ చౌదరి రాజస్థాన్ విద్యా శాఖలో పనిచేస్తున్నారు. కచ్నార్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 1.76 లక్షల మంది, యూట్యూబ్‌లో 1 లక్ష మంది. ఫేస్‌బుక్‌లో 3.09 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. తన తొలి అంతర్జాతీయ క్రీడను 19 సంవత్సరాల వయసులో ఆడింది, అక్కడ ఆమె రాజస్థాన్ నుండి షాట్ పుట్‌లో అతి పిన్న వయస్కురాలైన అథ్లెట్. కచ్నర్ తన షాట్ పుట్ ఆట కోసం వివిధ ప్రదేశాలలో శిక్షణ పొందింది. ఆమె జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోచ్ వీరేంద్ర పూనియాతో కలిసి చాలా కాలం పాటు ప్రాక్టీస్ చేసింది. కచ్నర్ చౌదరి ఇప్పటివరకు 2024లో ఇంటర్-స్టేట్ నేషనల్‌లో షాట్‌పుట్‌లో 16.76 మీటర్లు చేసింది, ఇది ఆమె వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శన.

# టీమ్‌ఇండియా ఫ్యాన్స్‌కు బంపర్ ఆఫర్

## ఆసియా కప్ మ్యాచ్‌లకు 'ఫ్రీ ఎంట్రీ'

టీమ్‌ఇండియా ఫ్యాన్స్?కు గుడ్?న్యూస్. 2025 హాకీ ఆసియా కప్ టోర్నమెంట్?కు ఉచితంగా పాసులు పొందే అవకాశం దక్కనుంది. ఈ ప్రతిష్ఠాత్మకమైన టోర్నీకి ఈసారి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఆగస్టు 29న ప్రారంభం కానున్న టోర్నీ సెప్టెంబర్ 7న ఫైనల్ మ్యాచ్?తో ముగుస్తుంది. ఈ మ్యాచ్?లన్నీ బిహార్ వేదికగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో టోర్నీకి అభిమానులకు ఉచిత ప్రవేశం కల్పించాలని హాకీ ఇండియా నిర్ణయించింది. బిహార్‌లోని రాజ్‌గిర్ హాకీ స్టేడియంలో ఆసియా కప్? మ్యాచ్?లు జరుగుతాయి. దేశంలో హాకీకి మరింత ప్రాధాన్యం కల్పించాలన్న ఉద్దేశంతో హాకీ ఇండియా ఫ్రీ ఎంట్రీ కల్పించనుంది. ఈ మేరకు అభిమానులు వెబ్‌సైట్ ద్వారా ఆసియా మ్యాచ్‌లకు ఉచిత పాసులు పొందవచ్చని హాకీ ఇండియా పత్రికా ప్రకటనలో తెలిపింది. ఈ ప్రాసెస్ ముగిసిన తర్వాత, ఎంట్రీ లభించిన అభిమానులకు వర్చువల్ టికెట్ ఇవ్వనున్నట్లు పేర్కొంది. అభిమానులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రక్రియను అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. పురుషుల ఆసియా కప్ టోర్నీని రాజ్‌గిర్‌లో నిర్వహించడం భారత హాకీకి ఒక చరిత్రాత్మకం అని హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ తుర్కి అన్నారు. అలాగే ప్రతి అభిమాని ఈ జర్నీలో భాగం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కుటుంబాలు, విద్యార్థులు, యువ ఆటగాళ్లు ప్రపంచ స్థాయి హాకీని ప్రోత్సహించడానికే ఫ్రీ ఎంట్రీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దీని ముఖ్య అదే అని చెప్పారు. అలాగే దేశంలో హాకీ క్రీడను ప్రోత్సహించడానికి తామెంతో కృషి చేస్తామని అన్నారు. ఇది ఒక ఆట మాత్రమే కాదని, ఇది ఒక క్రీడా సంబరం అని పేర్కొన్నారు. 2026 హాకీ వరల్డ్?కప్? టోర్నమెంట్ కూడా క్వాలిఫయర్ రౌండ్?లోనే జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆసియా కప్?లో విజేతగా నిలిచిన జట్టుకు 2026 వరల్డ్?కప్?నకు నేరుగా అర్హత లభిస్తుంది. ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు పాల్గొననున్నాయి. ఈ ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించి పోటీలు నిర్వహిస్తారు.అయితే ఈ టోర్నీలో పాకిస్థాన్, ఒమన్ జట్లు కూడా పాల్గొనాల్సి ఉంది. అయితే ఇటీవల భారత్- పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల వల్ల పాకిస్థాన్ టోర్నీ నుంచి వైదొలిగింది. పాకిస్థాన్ జట్టు భారత్?కు వచ్చి ఇక్కడ ఆడేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినప్పటికీ, పాక్ భద్రతా కారణాలు సాకుగా చూపించి టోర్నీ నుంచి స్వయంగా వైదొలిగింది. భారత్ వాళ్లను ఎప్పుడూ తిరస్కరించకపోయినా, పాకిస్థాన్ ఇలాంటి నిర్ణయం తీసుకుందని రీసెంట్?గా హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ కుమార్ టిర్కీ తెలిపారు. ఆసియా కప్ కోసం 18 మంది సభ్యుల జట్టును భారత్ ప్రకటించింది. స్టార్ ప్లేయర్ హర్మన్‌ప్రీత్ సింగ్ జట్టుకు కెప్టెన్సీన్?గా వ్యవహరించనున్నాడు.



# బంగారు పతకం కైవసం చేసుకున్న మీరాబాయి చాను

టోక్యో ఒలింపిక్స్ రజత పతక విజేత మీరాబాయి చాను కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్స్‌లో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఈ పోటీల్లో భాగంగా ఆమె సోమవారం మొత్తం 193 కిలోల (84 కిలోలు ం 109 కిలోలు) బరువును ఎత్తింది. టోటల్, స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్ రికార్డులను మీరాబాయి చాను బద్దలు కొట్టింది. మహిళల 48 కిలోల విభాగంలో ఆమె ప్రథమ స్థానంలో నిలిచింది. 84 కిలోల తన ప్రారంభ స్నాచ్ ప్రయత్నంలో మీరాబాయి కాస్త అసౌకర్యానికి గురైంది. ఆమె కుడి మోకాలిలో నొప్పి రావడంతో ఇబ్బందిపడింది. కానీ ఆమె తన పట్టువిడవకుండా రెండో ప్రయత్నంలో దీన్ని క్లియర్ చేసింది. అయితే 89 కిలోల మూడో ప్రయత్నంలో ఆమె విఫలమైంది. తదుపరి ప్రయత్నంలో ఆమె క్లీన్ అండ్ జెర్క్‌లో ఏకంగా 105 కిలోల బరువును ఎత్తింది. తరువాత దాన్ని109 కిలోలకు పెంచింది. అయితే 113 కిలోల చివరి ప్రయత్నాన్ని ఆమె పూర్తి చేయలేకపోయింది.




# ఆసియా కప్ కోసం జాబితా ప్రకటించిన 6 దేశాల జట్లు

ఆసియా కప్ టోర్నీ ప్రారంభం కావడానికి ఇంకా 2 వారాల సమయం మాత్రమే ఉంది. సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నీలో మొత్తం 8 ఆసియా జట్లు పాల్గొంటాయి. భారత్, పాకిస్తాన్ గ్రూప్ ఏలో ఉన్నాయి. దాయాది జట్లు ఇప్పటికే తమ జట్లను ప్రకటించాయి. 2 గ్రూపుల్లోని 3-3 జట్లు తమ జట్లను ప్రకటించాయి, మరో 2 జట్లు ఆటగాళ్ల జాబితా విడుదల చేయాల్సి ఉంది. అయితే 6 జట్లలోని ఆటగాళ్ల వివరాలు ఇవి. ఆసియా కప్ 2025లో భాగంగా సెప్టెంబర్ 9 నుంచి 19 వరకు గ్రూప్ దశ మ్యాచ్‌లు జరుగుతాయి. మొత్తం 8 జట్ల మధ్య 12 లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రతి జట్టు తమ గ్రూప్‌లోని అన్ని జట్లతో ఒక్క మ్యాచ్ ఆడుతుంది. ఆ తర్వాత 2 గ్రూపుల నుంచి టాప్ 2 జట్లు సూపర్ ఫోర్‌కు చేరుకుంటాయి. మిగిలిన 4 జట్లు ఇంటిదారి పడతాయి. గ్రూప్ %ూా , దీ% ల నుండి మూడేసి జట్లు తమ ఆటగాళ్లను ప్రకటించాయి.

## ఆసియా కప్ 2025 కోసం భారత జట్టు..



సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్, హర్షిత్ రాణా.2025 ఆసియా కప్ కోసం పాకిస్తాన్ జట్టు..సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, హారీస్ రవూఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారీస్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీం జూనియర్, సాహిబ్జాదా, సలీబ్జాదా, ఫరీబాన్, అఫ్రిది, సుఫియాన్ ముఖీమ్.

# ఒక్కసారి కాదు, రెండుసార్లు భారత్‌ను చిత్తుగా ఓడిస్తాం

## పాకిస్తాన్ పేసర్ హారిస్ రవూఫ్ సంచలన ప్రకటన




హారిస్ రవూఫ్ పేరు వినగానే క్రికెట్ ఫ్యాన్స్‌కు గుర్తుకు వచ్చేది ఫాస్ట్ బౌలింగ్‌తో మైదానంలో అతను చేసే హల్చల్. 2025 ఆసియా కప్‌నకు ముందు భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే బిగ్ మ్యాచ్ కోసం ప్రపంచం అంతా ఎదురుచూస్తోన్న సమయంలో.. రవూఫ్ సంచలన ప్రకటన చేశాడు. దీంతో భారత్, పాక్ మ్యాచ్ ఉత్సాహాన్ని మరింత హీటెక్కించిందని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరోవైపు మాత్రం నెటిజన్లు తీవ్రంగా ఈ బౌలర్‌పై మండిపడుతున్నారు. ఇదిలా ఉండగా, సెప్టెంబర్ 14న జరిగే మ్యాచ్‌కు ముందు, పాకిస్తాన్ పేసర్ హారిస్ రవూఫ్ మాటల యుద్ధానికి దిగాడు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియోలో, ఆసియా కప్ సమయంలో భారత్‌పై పాకిస్తాన్ రెండు మ్యాచ్‌లలో (ఒకటి గ్రూప్ దశలో, మరొకటి నాకౌట్ దశలో) ఆడగల అవకాశాల గురించి ఒక అభిమాని రవూఫ్‌ను అడిగాడు. ఏమాత్రం సంకోచించకుండా, అతను " రెండూ మావే, ఇన్షా అల్లాహ్" అని బదులిచ్చాడు. రవూఫ్ స్పందించిన తీరు చూస్తే, భారత్‌తో రెండు మ్యాచ్‌ల్లో తలపడితే మ్యాచ్‌ను సులభంగా గెలుస్తామని అతను భావిస్తున్నాడని స్పష్టంగా తెలుస్తుంది. కానీ చరిత్ర ఎవరికీ అందరికీ తెలిసిందే. గత కొన్ని పెద్ద టోర్నమెంట్లలో, పాకిస్తాన్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ప్రతి సందర్భంలోనూ జట్టు అవమానానికి గురైంది.ఇటువంటి పరిస్థితిలో, భారతదేశంపై హారిస్ రవూఫ్ ఆత్మవిశ్వాసం కాదు, హారిస్ రవూఫ్ ఆటతీరు ఫలితాన్ని నిర్ణయిస్తుంది. బంగ్లాదేశ్ జట్టుపై ఇటీవల నిరాశపరిచిన సిరీస్ ఓటమి తర్వాత ఈ టోర్నమెంట్‌లోకి పాక్ ప్రవేశిస్తోంది. దీని కారణంగా వారి నైతికత తక్కువగా ఉంది. మరోవైపు, భారత జట్టు శుభ్‌మాన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్ వంటి స్టార్లతో కూడిన బలమైన జట్టుతో వస్తోంది. ఇటువంటి పరిస్థితిలో, టీమ్ ఇండియాను ఓడించడం పాకిస్తాన్‌కు అంత సులభం కాదు. దీని కోసం వారికి మొత్తం జట్టు ఆటగాళ్ల నుంచి 100 శాతం ప్రయత్నాలు అవసరం.2025 ఆసియా కప్ గ్రూప్ దశలో, భారతదేశం సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో తన మొదటి మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న భారత్ వర్సెస్ పాకిస్తాన్ జట్లు, సెప్టెంబర్ 19న ఒమన్‌తో తలపడనున్నాయి. ప్రతి గ్రూప్ నుంచి 2 జట్లు సూపర్ 4 కి అర్హత సాధిస్తాయి. కాబట్టి భారత్ వర్సెస్ పాకిస్తాన్ మళ్ళీ ఆడటం చూసే అవకాశం ఉంది. రెండు జట్లు బాగా రాణిస్తే, ఈ రెండు జట్లు సెప్టెంబర్ 28 న జరిగే ఫైనల్లో కూడా ఒకదానితో ఒకటి తలపడవచ్చు. చారిత్రాత్మకంగా ప్రపంచ కప్‌లు, ఆసియా కప్‌లలో పాకిస్తాన్‌పై భారత జట్టు మెరుగైన జట్టుగా నిలిచింది. బహుళ-జాతీయ టోర్నమెంట్లలో చాలా మెరుగైన రికార్డును కలిగి ఉంది. ఆసియా కప్‌లో భారత్ 19 మ్యాచ్‌లలో 10 గెలిచింది. పాకిస్తాన్ 6 గెలిచింది. 3 మ్యాచ్‌లు రద్దు అయ్యాయి. కాబట్టి, ఈసారి బలమైన భారత జట్టును సవాలు చేయడానికి పాకిస్తాన్‌కు ఆత్మవిశ్వాసం కంటే ఎక్కువ ప్రదర్శన అవసరం. గత ఏడాది కాలంగా భారత్ అద్భుతంగా ఆడింది. కాబట్టి, భారత జట్టు పూర్తి విశ్వాసంతో మైదానంలోకి దిగుతుందని గమనించాలి. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన టీ20 సిరీస్ గెలిచిన తర్వాత పాకిస్తాన్ జట్టు నైతికత చాలా ఎక్కువగా ఉంటుంది. ఇటువంటి పరిస్థితిలో, హారిస్ రౌఫ్ ప్రకటన సరైనదో కాదో మ్యాచ్ తర్వాతే తెలుస్తుంది.

# స్మరాన్ రవిచంద్రన్ పై కన్నేసిన కావ్యా మారన్



మహారాజా టీ20 లీగ్‌లో 22 ఏళ్ల స్మరాన్ రవిచంద్రన్ బ్యాటింగ్ చూస్తుంటే ముచ్చటేస్తుంది. ఆగస్టు 23న జరిగిన మ్యాచ్‌లో, స్మరాన్ రవిచంద్రన్ ప్రస్తుత మహారాజా టీ20 లీగ్ సీజన్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో అతను 52 బంతుల్లో బీభత్సం సృష్టించాడు. దీంతో జట్టు గెలవడమే కాకుండా లీగ్‌లో 4 రికార్డులు కూడా ప్రస్తుతానికి అతని పేరు మీద ఉన్నాయి. ఆగస్టు 23న మహారాజా టీ20 లీగ్ 2025లో గుల్బర్గా మిస్టిక్స్ వర్సెస్ బెంగళూరు బ్లాస్టర్స్ మధ్య ఒక మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో, బెంగళూరు బ్లాస్టర్స్ ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 7 వికెట్లకు 164 పరుగులు చేసింది. ఇప్పుడు గుల్బర్గా మిస్టిక్స్ నిర్దేశించిన 165 పరుగుల లక్ష్యాన్ని 4 బంతుల ముందుగానే 4 వికెట్లు కోల్పోయి సాధించింది. అంటే, గుల్బర్గా మిస్టిక్స్ ఈ మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. ఈ మ్యాచ్‌లో అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే స్మరాన్ రవిచంద్రన్ విధ్వంసక బ్యాటింగ్. ఈ సీజన్‌లో 22 ఏళ్ల స్మరాన్ చేసిన అతిపెద్ద ఇన్నింగ్స్. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే అతను ఔట్ కాలేదు. అంటే, అతను క్రీజులోకి అడుగుపెడితే, మ్యాచ్ గెలిచిన తర్వాతే తిరిగి పెవిలియన్ చేరాడు. స్మరాన్ రవిచంద్రన్ 52 బంతులు ఎదుర్కొని అజేయంగా 89 పరుగులు చేశాడు. 171 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో ఆడిన అతని ఇన్నింగ్స్‌లో 5 సిక్సర్లు, 8 ఫోర్లు ఉన్నాయి. స్మరాన్ ఈ బ్యాటింగ్ కారణంగా, అతని జట్టు గుల్బర్గా మిస్టిక్స్ బెంగళూరు బ్లాస్టర్స్‌పై గెలవడమే కాకుండా, తన పేరు మీద 4 రికార్డులు కూడా సృష్టించాడు. 52 బంతుల్లో 89 పరుగులు చేసిన తర్వాత, స్మరాన్ రవిచంద్రన్ మహారాజా టీ20 లీగ్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచ్‌ల్లో 8 ఇన్నింగ్స్‌లలో అతను 391 పరుగులు చేశాడు. అదే సమయంలో సిక్సర్లు కొట్టే విషయంలో అతనికి దగ్గరగా ఎవరూ లేరు. అతను ఇప్పటివరకు 25 సిక్సర్లు కొట్టాడు. ప్రస్తుత మహారాజా టీ20 లీగ్ సీజన్‌లో 20 లేదా అంతకంటే ఎక్కువ సిక్సర్లు కొట్టిన ఏకైక బ్యాట్స్‌మన్ అతనే. దీంతో పాటు, అతని బ్యాటింగ్ సగటు 97.75 కూడా ప్రస్తుత మహారాజా టీ20 లీగ్ సీజన్‌లో అత్యధికం.





# జీ స్టూడియోకు చిరు చిత్రం డిజిటల్ రైట్స్

అనిల్ రావిపూడి చివరిగా చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏకంగా 300 కోట్లు- కలెక్ట్ చేసి, ఫ్యామిలీ సినిమా సత్తా ఏంటో చాటింది. నాన్ థియేటర్ హక్కులను జీ స్టూడియోస్ సంస్థ భారీగానే దక్కించుకొని, గట్టిగానే లాభపడింది. ఇక ఇప్పుడు చిరంజీవి-అనిల్ రావిపూడి సినిమా విషయంలో కూడా హక్కులు జీ స్టూడియోస్ దక్కించుకున్నట్టు- తెలుస్తోంది. ఈ సినిమాకు మన శంకర వరప్రసాద్ గారు పండగకి వస్తున్నారు అనే టైటిల్‌ను అనిల్ రావిపూడి ఫిక్స్ చేశాడు. జీ స్టూడియోస్ సంస్థ డిజిటల్ రైట్స్‌తో పాటు- శాటిలైట్ రైట్స్‌ను కూడా ఫ్యాన్సీ ప్రైస్‌కి దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నట్టు- సమాచారం. దాదాపుగా డీల్ క్లోజ్ అయినట్లేనని, చిరంజీవి-అనిల్ రావిపూడి కెరీర్‌లోనే అత్యధిక డబ్బులు రాబట్టిన ఓటీటీ- డీల్‌గా ఇది నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, జీ స్టూడియోస్ సంస్థ ఈ సినిమాకు సంబంధించిన హిందీ డిజిటల్ రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్‌కు అమ్మేసింది. అయితే, సౌత్ శాటిలైట్, డిజిటల్ రైట్స్‌ను మాత్రం తన దగ్గరే ఉంచుకుంది. నిజానికి, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సంస్థలు ఈ సినిమా రైట్స్ దక్కించుకునే ప్రయత్నం చేశాయి. అయితే, అనిల్ రావిపూడితో ప్రస్తుతం షోస్ కూడా చేస్తున్న జీ స్టూడియోస్ సంస్థ ఫైనల్‌గా డీల్ క్రాక్ చేసింది. ఇప్పటికే ఇండస్ట్రీ సమ్మె పూర్తికావడంతో, సెప్టెంబర్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను వచ్చే సంక్రాంతికి బరిలోకి దించబోతున్నారు. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు భీమ్స్ సంగీతం అందిస్తున్నాడు.

# మిరాయ్ సినిమా మరో వారం వాయిదా

హనుమాన్ సినిమాతో ఫ్యాన్ ఇండియా క్రేజ్ సంపాదించుకున్న తేజా, ఇప్పుడు మిరాయ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. నిజానికి, ఈ సినిమా సెప్టెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది, కానీ ఈ సినిమా ఒక వారం వాయిదా పడే అవకాశం ఉందని అంటున్నారు. ఇంకా అధికారిక సమాచారం రాలేదు, కానీ సెప్టెంబర్ 12వ తేదీన సినిమా రిలీజ్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని 28వ తేదీన రిలీజ్ చేయబోతున్న ట్రైలర్‌తో పాటు- ప్రకటించనున్నారు. ఈ సినిమా పూర్తిగా కంప్యూటర్ గ్రాఫిక్స్ బేస్డ్ సినిమా. సినిమాలో సింహభాగం కంప్యూటర్ గ్రాఫిక్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో, ఈ సినిమా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవుట్‌పుట్ సెప్టెంబర్ 1వ తేదీ నాటికి రెడీ అవుతుందని అంచనా వేసినప్పటికీ, ఒకవేళ వాటిలో ఏమైనా కరెక్షన్స్ చేయాల్సి వస్తే, అప్పటికప్పుడు చేసి 5వ తేదీ లోపు రిలీజ్ చేయడం కష్టం కాబట్టి, కాస్త సమయం తీసుకునేందుకు సెప్టెంబర్ 12వ తేదీన ఫిక్స్ చేసుకున్నట్లు సమాచారం.




# చిత్రనిర్మాణ రంగంలోకి జయం రవి

## రవిమోహన్ స్టూడియోస్ నిర్మాణ సంస్థకు శ్రీకారం




ఒకవైపు మాజీ భార్య ఆర్తితో విడాకుల వివాదంతో వార్తల్లో నిలుస్తునే.. మరోవైపు తన కెరీర్‌లో కీలక ముందడుగు వేశాడు నటుడు జయం రవి (రవి మోహన్). తాజాగా ఈ నటుడు 'రవిమోహన్ స్టూడియోస్' పేరుతో సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించాడు. చెన్నైలో ఈ వేడుక ఘనంగా జరుగగా.. ఈ ఈవెంట్‌కి రవి తన ప్రేయసి కెన్నిషాతో కలిసి వచ్చి ఘనంగా ప్రారంభించారు. ఇక ఈ వేడుకకు.. ముఖ్య అతిథులుగా కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, తమిళ హీరోలు కార్తీతో పాటు-, శివకార్తికేయన్ సూర్య, అథర్వ, జెనీలియా, రితేష్ దేశ్‌ముఖ్, దర్శకురాలు సుధా కొంగరతో పాటు- పలువురు స్టార్ సెలబ్రీటిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రవి మోహన్ స్టూడియోస్ బ్యానర్ లో నిర్మించబోయే తొలి రెండు సినిమాలను కూడా ప్రకటించారు. అందులో మొదటి సినిమాలో రవి మోహన్ హీరోగా కార్తీక్ యోగి దర్శకత్వంలో తెరకెక్కబోతుంది. సూర్య ఈ సినిమాలో కీలక పాత్ర పోషించనున్నాడు. ఇక రెండవ సినిమాలో హాస్య నటుడు యోగిబాబు లీడ్ లో రాబోతోంది. ఈ సినిమాను స్వయంగా రవి మోహన్ దర్శకత్వం వహించబోతున్నాడు.

## యధావిధిగా

# 5న విడుదలవుతున్న ఘాటి

క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క, విక్రమ్ ప్రభు కీలక పాత్రల్లో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ డ్రామా 'ఘాటీ-'. సెప్టెంబరు 5న ఈ మూవీ విడుదల కానుంది. ఇదే రోజున రావాల్సిన 'మిరాయ్' వాయిదా పడటం అనుష్క సినిమాకు కలిసొచ్చే అంశం. ఎక్కువ థియేటర్లు దొరికే అవకాశం ఉంది. అదే సమయంలో తమిళం నుంచి వస్తున్న శివకార్తికేయన్ 'మదరాశి' పైనా మంచి అంచనాలే ఉన్నాయి. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమాలకే కాదు, దసరా కానుకగా రాబోతున్న చిత్రాల పైనా సమ్మె ప్రభావం పడినట్లు- తెలుస్తోంది. పవన్‌కల్యాణ్ కథానాయకుడి సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీని సెప్టెంబరు 25న విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీ-వల ఈ సినిమా విడుదల తేదీ విషయంలో కాస్త గందరగోళం నెలకొంది. ఇంకో నాలుగైదు రోజుల షూటింగ్, అది కూడా ప్యాచ్ వర్క్ మిగిలిఉందని టాక్ వినిపించింది. ఈక్రమంలో సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందన్నారు. కానీ, 'సువ్వి.. సువ్వి' సాంగ్ ప్రకటిస్తూ విడుదల తేదీలో ఎలాంటి మార్పు లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇంకా నెల రోజులే సమయం ఉండటంతో వీలైనంత త్వరగా ప్రమోషన్స్ మొదలు పెట్టాలని పవన్ అభిమానులు కోరుతున్నారు. బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న 'అఖండ2: తాండవం' కూడా సెప్టెంబరు 25నే విడుదల కావాల్సిఉంది. ఈ విషయాన్ని కూడా చిత్ర బృందం ప్రకటించింది. ఇటీవల చోటుచేసుకున్న పరిస్థితుల వల్ల విడుదల తేదీపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దసరా సీజన్ తప్పితే, 'అఖండ' వచ్చిన డిసెంబరులోనే 'అఖండ2' కూడా వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే బాలకృష్ణ డబ్బింగ్ కూడా పూర్తి చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉందని టాక్.






# వెంకటేశ్‌తో మరో సినిమాకు వివి వినాయక్ యత్నం

టాలీవుడ్ సీనియర్ హీరో వెంకటేష్, తన తదుపరి సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో వచ్చిన విజయాన్ని కొనసాగించాలని భావిస్తున్న వెంకీ, ఎంతో ఆలోచించి తన తదుపరి ప్రాజెక్ట్‌ను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేస్తున్నాడు. వెంకటేష్ - త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందబోతున్న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ఇప్పటికే ప్రారంభమైంది. సెప్టెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ చేస్తున్న తొలి సినిమా ఇదే కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇకపోతే త్రివిక్రమ్ సినిమా మాత్రమే కాకుండా, వెంకటేష్ ప్రస్తుతం ఇతర దర్శకులతో కూడా చర్చలు జరుపు తున్నారు. కొత్త కథలు వింటూ, తదుపరి ప్రాజెక్టుల కోసం పునరాలోచన చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతోంది. గతంలో వెంకటేష్‌తో 'లక్ష్మి' అనే బ్లాక్‌బస్టర్ సినిమాను తెరకెక్కించిన వి.వి. వినాయక్, మళ్లీ వెంకీ కోసం ఓ మాస్ ఎంటర్‌టైనర్ స్క్రిప్ట్ రాయిస్తున్నట్లు- సమాచారం. త్వరలోనే ఆయన వెంకటేష్‌ను కలవాలని, కథ చెప్పాలని చూస్తున్నట్లు- ఇండస్ట్రీ వర్గాల్లో టాక్. 2006లో వచ్చిన 'లక్ష్మి' చిత్రం వెంకటేష్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచింది. అప్పట్లో వీరిద్దరి కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందని వార్తలు వచ్చినా, ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. ఇప్పుడు 19 ఏళ్ల గ్యాప్ తర్వాత, మళ్లీ అదే కాంబినేషన్ తెరపైకి వస్తుందన్న వార్తలు అభిమానుల్లో ఆసక్తిని కలిగిస్తున్నాయి. పైగా ఇది కూడా మాస్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ జానర్‌లో ఉండనున్నట్టు- సమాచారం. 'ఇంటెలిజెంట్' వంటి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచిన తర్వాత వినాయక్ కొంతకాలం గ్యాప్ తీసుకున్నారు. హిందీలో 'ఛత్రపతి' రీమేక్ చేసినా, అది కూడా మిశ్రమ స్పందనే పొందింది. దాంతో కాస్త గ్యాప్ ఇచ్చాడు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685